Place your advertisements on website

https://rajadhanivartalu.com
call us at whatsapp

94406 62699

Postal regd: GTR/115/2025-27

# రాజధాని వార్తలు

RAJADHANI VARTALU

ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు వార పత్రిక

ఏపి రాజధాని అమరావతి రైతులు ఇప్పటికీ ప్రభుత్వం నుండి తమ వార్షిక కౌలు చెల్లింపుల కోసం ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం వారి వార్షిక కౌలు వీలైనంత త్వరగా చెల్లిస్తుందని ఆశిస్తున్నాను. ప్రభుత్వం మరింత ఆలస్యం చేస్తే అవి సరైన పద్ధతి కానే కాదు- పి.హుస్సేన్ ఖాన్, ఎం.ఎస్.సి. ఎడిటర్, రాజధాని వార్తలు

rajadhanivartalu@gmail.com
94406 62699

అమరావతి సంపుటి (Vol) : 11 సంచిక (Issue) : 58 పేజీలు (Pages) : 8 వెల : రూ. 2.00 (Andhra Pradesh Capital's First Telugu Weekly)

గురువారం, 11 - 6 - 2026

94406 62699 rajadhanivartalu rajadhaniv www.rajadhanivartalu.com RNI : APTEL/2015/66622 Postal regd: GTR/115/2025-27 స్థాపితం : 2015

## ప్రధాని మోదీ నేతృత్వంలో ఎన్డీఏ సమావేశం.. హాజరు కానున్న చంద్రబాబు, పవన్



**అమరావతి, (రాజధాని వార్తలు):** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మంగళవారం ఢిల్లీకి వెళ్లనున్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ అధ్యక్షతన జూన్ 10వ తేదీన నిర్వహించనున్న ఎన్డీఏ ముఖ్యమంత్రులు, ఉప ముఖ్య మంత్రుల సమావేశంలో వీరు పాల్గొననున్నారు. మోదీ ప్రభుత్వం కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తవుతున్న నేపథ్యంలో ఈ సమావేశానికి ప్రాధాన్యం ఏర్పడింది. దేశవ్యాప్తంగా ఎన్డీఏ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఉప ముఖ్యమంత్రులు హాజరు కానుండగా, కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలు, రాష్ట్రాలతో సమన్వయం వంటి అంశాలపై చర్చ జరిగే అవకాశం ఉంది. అదేవిధంగా, త్వరలో జరగబోయే కేంద్ర మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ అంశం కూడా ఈ సమావేశంలో ప్రస్తావనకు వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఎన్డీఏ భాగస్వామ్య పార్టీల పాత్ర, భవిష్యత్తు రాజకీయ వ్యూహాలు, రాష్ట్రాల అభివృద్ధి ప్రణాళి కలపై కూడా చర్చలు జరగవచ్చని సమాచారం. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించిన కీలక అంశాలు, రాష్ట్ర అభివృద్ధి ప్రాజెక్టులు, కేంద్ర సహాయ నిధులు, పెండింగ్‌లో ఉన్న విభజన హామీలపై సీఎం చంద్రబాబు కేంద్ర నాయకత్వంతో చర్చించే అవకాశం ఉంది.

## దేశ చిత్రపటంలో ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక గుర్తింపు : కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్



**మార్కాపురం, (రాజధాని వార్తలు):** కనిగిరిలో అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ.. అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణకు రావడం సంతోషంగా ఉందన్నారు. కనిగిరి ప్రజలందరూ కలిసి అంబేద్కర్ విగ్రహం పెట్టడం అభినందనీయమని అన్నారు. అంబేద్కర్ ఆశయాలు అందరికీ ఆదర్శం కావాలని సూచించారు. దేశంలో చాలా పార్టీలు అంబేద్కర్ పేరు వాడుకుంటున్నాయని.. కానీ అంబేద్కర్ ఆశయాలను అనుసరించడం లేదని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు అంబేద్కర్ ఫొటో జేబులో పెట్టుకుంటున్నారు కానీ.. ఆయన సిద్ధాంతాలకు వ్యతిరేకంగా పని చేస్తున్నారని విమర్శించారు. 'నా తండ్రి రామ్ విలాస్ పాశ్వాన్.. అంబేద్కర్ ఆశయ సాధన కోసం పని చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ కూడా అంబేద్కర్ సిద్ధాంతాన్ని పాటిస్తున్నారు' అని చెప్పారు. గతంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంలో దళితులకు న్యాయం జరగలేదని కేంద్ర మంత్రి వ్యాఖ్యానించారు. ఏ దళితుడికీ అన్యాయం జరగకుండా ఎన్డీయే ప్రభుత్వం పని చేస్తోందన్నారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో దూసుకుపోతోందని కేంద్ర మంత్రి అన్నారు. దేశ చిత్రపటంలో ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. ఏపీలో మహిళల రక్షణకు సీఎం చంద్రబాబు, హోం మినిస్టర్ అనిత ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని చిరాగ్ పాశ్వాన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హోం మంత్రి అనిత, మంత్రి బాలవీరాంజనేయ స్వామి, కనిగిరి టీడీపీ ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి, ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఎంఎస్ రాజు, బీఎన్ విజయ్ కుమార్, కందుల నారాయణ రెడ్డి, అశోక్ రెడ్డి, మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, టూరిజం కార్పొరేషన్ చైర్మన్ బాలాజీ, ఒడా చైర్మన్ రియాజ్ పాల్గొన్నారు.

## విశ్రాంత ఆర్చ్‌బిషప్ డాక్టర్ ప్రకాశ్ మల్లవరపు మృతి.. నారా లోకేశ్ సంతాపం



**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** విశాఖపట్నం విశ్రాంత ఆర్చ్ బిషప్ మోస్ట్ రెవ. డాక్టర్ ప్రకాశ్ మల్లవరపు మృతిపై.. ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ సంతాపం వ్యక్తం చేశారు. డాక్టర్ ప్రకాశ్ మల్లవరపు తుదిశ్వాస విడవడం ఎంతో బాధాకరమని లోకేశ్ పేర్కొన్నారు. విద్యావంతుడిగా, ఆధ్యాత్మిక వేత్తగా ఆయన తన జీవితాన్ని క్రైస్తవ సమాజ సేవకు అంకితం చేశారని కొనియాడారు. విజయవాడ బిషప్‌గా, కడప బిషప్‌గా, ఏలూరు డయాసిస్ అపోస్టోలిక్ అడ్మినిస్ట్రేటర్‌గా, విశాఖపట్నం మెట్రోపాలిటన్ ఆర్చ్‌బి షప్‌గా, శ్రీకాకుళం అపోస్టోలిక్ అడ్మినిస్ట్రేటర్‌గా డాక్టర్ ప్రకాశ్ మల్లవరపు విశిష్ట సేవలు అందించారని స్మరించుకున్నారు. ఆయన సేవలు కేవలం చర్చి పరిమితుల్లోనే కాకుండా సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు స్ఫూర్తిగా నిలిచాయని నారా లోకేశ్ పేర్కొన్నారు. ఆదర్శవంతమైన జీవనశైలి, వినయం, ప్రేమాభిమానాలతో పేదల సంక్షేమానికి కృషి చేసిన బిషప్‌గా ఆయన చిరస్మరణీయులుగా నిలిచిపోతారని లోకేశ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రకాశ్ మల్లవరపు ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తూ, ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ నివాళులు అర్పించారు నారా లోకేశ్.

## జగన్ హయాంలో ఎన్నో అరాచకాలు, అక్రమాలకు పాల్పడ్డారు : హోంమంత్రి అనిత



**ప్రకాశం, (రాజధాని వార్తలు):** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఆంధ్రప్రదేశ్ హోంమంత్రి వంగలపూడి అనిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ హయాంలో ఎన్నో అరాచకాలు, అక్రమాలకు పాల్పడ్డారని ధ్వజమెత్తారు. జగన్ అండ్ కో చేసిన దాష్టీకాలను అందరూ గుర్తుకు తెచ్చుకోవాలని అన్నారు. జగన్ హయాంలో దళితులు ఎన్ని ఇబ్బందులు పడ్డారో అందరికీ తెలుసుని చెప్పుకొచ్చారు. తనపై, ఎమ్మెల్యే ఎంఎస్ రాజుపై కూడా అట్రాసిటీ కేసులు పెట్టారని ధ్వజమెత్తారు. ఈరోజుకు కూడా అట్రాసిటీ కేసుల గురించి కడప కోర్టుకు తిరుగుతున్నామని తెలిపారు. శనివారం ప్రకాశం జిల్లాలోని కనిగిరిలో అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి చిరాగ్ పాశ్వాన్, హోంమంత్రి అనిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా అనిత మాట్లాడారు. అంబేద్కర్ భావజాలం అందరికీ నరనరాల్లో లేకపోతే ఆయన చేసిన సేవ బూడిదలో పోసిన పన్నీరు అవుతుందని చెప్పుకొచ్చారు. కొంతమంది దళితుల మధ్యలోనే ఉండి విభేదాలు సృష్టిస్తున్నారని ఆగ్రహించారు. రామ్ విలాస్ పాశ్వాన్ ఒక దళిత నాయకుడని చెప్పుకొచ్చారు. ఒక పార్టీని స్థాపించడమే కాకుండా ఆరుగురు ప్రధానుల దగ్గర మంత్రిగా పని చేశారని ప్రస్తావించారు. దళిత నాయకుడు రామ్ విలాస్ పాశ్వాన్ తనయుడు చిరాగ్ పాశ్వాన్ చిన్న వయసులోనే కేంద్రమంత్రి పదవి చేపట్టారని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దగ్గర హనుమంతుడినని చిరాగ్ పాశ్వాన్ చెప్పారని ప్రస్తావించారు. అంబేద్కర్ విగ్రహం ఎక్కడ చూసినా ఊరి చివరన ఉంటుందని తెలిపారు. అంబేద్కర్ విగ్రహాన్ని కనిగిరి పట్టణం నడిబొడ్డున ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. కనిగిరిలో అంబేద్కర్ విగ్రహాన్ని అన్నివర్గాలు కలిసి ఏర్పాటు చేశాయని చెప్పారు. నారా లోకేశ్ చేపట్టిన యువగళం పాదయాత్రలో అందరూ రెడ్‌బుక్ గురించే మాట్లాడుతున్నారని.. కానీ లోకేశ్ పాదయాత్రలో పట్టుకున్న రాజ్యాంగం కనిపించలేదా అని ప్రశ్నించారు. రాజ్యాంగం పట్టుకునే లోకేశ్ పాదయాత్ర చేశారని హోంమంత్రి వంగలపూడి అనిత పేర్కొన్నారు.

## ఏపీలో వికాస పాలన.. అన్ని హామీలను నెరవేరుస్తున్నాం : మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి



**నంద్యాల, (రాజధాని వార్తలు):** గొడ్డలి పార్టీ విధ్వంసంతో గత ఐదేళ్లు రాక్షస పాలన సాగిందని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి వ్యాఖ్యానించారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. నేడు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంలో వికాస పాలన సాగుతోందన్నారు. ప్రజలు అరాచక పాలన చూసి, కూటమి ప్రభుత్వానికి 164 సీట్లు కట్టబెట్టారని తెలిపారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి అన్ని హామీలను నెరవేరుస్తున్నామన్నారు. గత పాలకులు రాష్ట్రాన్ని అనాథగా మారిస్తే... నేడు స్వర్ణాంధ్రగా తీర్చిదిద్దుతున్నా మని చెప్పారు. సూపర్ సిక్స్ అమలు సాధ్యం కాదని ప్రతిపక్షాలు అంటే అమలు చేసి చూపించామన్నారు. పెన్షన్ రూ.3 వేల నుంచి రూ.4 వేలకు పెంచామని.. స్త్రీ శక్తి పథకంతో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందిస్తున్నామని అన్నారు. గతంలో తల్లికి వందనం పథకం ఇద్దరు పిల్లలకు ఇస్తామని మోసం చేశారని.. నేడు ఇంట్లో ఎంతమంది ఉంటే అంతమందికి తల్లికి వందనం అందజేస్తున్నామని మంత్రి తెలిపారు. రైతులందరికీ అన్నదాత సుఖీభవ అందజేస్తున్నామన్నారు. గత ప్రభుత్వంలో పంచాయతీరాజ్ శాఖను పూర్తిగా నిర్వీర్యం చేశారని మండిపడ్డారు. గ్రామాల్లో కనీసం తట్టెడు మట్టి పోసిన పాపాన పోలేదన్నారు. గ్రామాల్లో దాదాపు 4 వేల కిలోమీటర్ల సీసీ రహదారులను నిర్మించామని తెలిపారు. గతంలో తలెత్తుకు తిరిగే ఆర్ & బి శాఖను తల దించుకునేలా చేశారని విమర్శించారు. 6 నెలల్లో 27 వేల కిలోమీటర్ల రహదారులను గుంతల రహితంగా తీర్చిదిద్దామని తెలిపారు. రూ.3 వేల కోట్లతో రహదారులను అభివృద్ధి చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వంలో పోర్టులు, ఎయిర్ పోర్టుల అభివృద్ధిని పట్టించుకున్న పాపాన పోలేదని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో సీఎం చంద్రబాబు అధికారం చేపట్టిన తర్వాత తిరిగి వాటిని పట్టాలెక్కించారన్నారు. 16 వేల డీఎస్సీ ఉద్యోగాలు ఇస్తే కరపత్రికను అడ్డం పెట్టుకుని విష ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. టీచర్ ఉద్యోగాలు పొందిన వారి మనోభావాలు దెబ్బ తినేలాగా, వారి కృషిని అవమానించేలా వైసీపీ వ్యవహార శైలి ఉందని వ్యాఖ్యానించారు. గతానికి, నేటికి.. సంక్షేమ – అభివృద్ధి విషయంలో చర్చకు సిద్ధమని స్పష్టం చేశారు. కేవలం ఒక కరపత్రిక, ఒక ఛానల్‌ను అడ్డుపెట్టుకుని దుష్ప్రచారం చేస్తే ప్రజలు నమ్మరన్నారు. 'గతంలో ఎవడబ్బ సొమ్ము అనుకుని పట్టాదారు పాస్ పుస్తకాలపై మీ ఫొటో వేయించుకున్నారు. మీ నాన్న ఆస్తుల.. మీ తాత రాజారెడ్డి ఆస్తుల.. ఎవరి ఆస్తులని ఫొటోలు వేసుకున్నారు?' అని మంత్రి ప్రశ్నించారు. నేడు కూటమి ప్రభుత్వంలో రాజముద్రతో పట్టాదారు పాస్ పుస్తకాలను పారదర్శకంగా పంపిణీ చేస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వంలో పోలవరం పక్కనపెట్టారని.. అమరావతిని నిండా ముంచేశారని దుయ్యబట్టారు. రాయలసీమలో గోరకల్లు లిఫ్ట్ ఇరిగేషన్‌కు నిధులు కేటాయించి కూటమి ప్రభుత్వం తమ చిత్తశుద్ధిని చాటుకుందన్నారు. అలగనూరు ప్రాజెక్టు కూడా తామే పూర్తి చేస్తామని హామీ ఇస్తున్నామన్నారు. నేడు 'సర్' విషయంలో ప్రజలు, ఓటర్లు, పార్టీ నేతలు, కార్యకర్తలు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. చాలామంది ఓట్లు తీసేందుకు, దొంగ ఓట్ల నమోదుకు వైసీపీ నేతలు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. నంద్యాల జిల్లా అభివృద్ధికి ఆర్థిక శాఖ మంత్రి అన్ని విధాలుగా సహకరిస్తున్నారని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీ జెండా రెపరెపలాడాలని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు.

## ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలంటే సైకిల్ తొక్కాలి : రామ్మోహన్ నాయుడు



**శ్రీకాకుళం, (రాజధాని వార్తలు):** ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరికీ కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతి ఒక్కరి జీవితంలో ముఖ్యమైనది పర్యావరణమన్నారు. పర్యావరణ దినోత్సవ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం స్థానిక ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులతో కలిసి సైకిల్ ర్యాలీలో కేంద్రమంత్రి పాల్గొన్నారు. అనంతరం రామ్మోహన్ మాట్లాడుతూ...పర్యావరణ ప్రభావం మనం పీల్చే గాలి, తాగేనీరు, తినే ఆహారం మీద ఉంటుందన్నారు. చిన్న వయసు నుంచే పర్యావరణ పరిరక్షణపై దృష్టి సారించాలని తెలిపారు. ప్రధాని మోదీ గత 12 సంవత్సరాలుగా స్వచ్ఛభారత్ కార్యక్రమం చేస్తున్నారని కేంద్ర మంత్రి అన్నారు. ప్రధానిని ఆదర్శంగా తీసుకొని దేశ వ్యాప్తంగా స్వచ్ఛభారత్ కొనసాగుతోందన్నారు. మోదీ చేపట్టిన స్వచ్ఛ భారత్‌ను ఆదర్శంగా తీసుకుని సీఎం చంద్రబాబు స్వచ్ఛఆంధ్రా కార్యక్రమం చేపట్టారని చెప్పారు. మొక్కలు నాటే కార్యక్రమాన్ని పిల్లలకు కూడా అలవాటు చేయాలన్నారు. మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించాలని అన్నారు. శ్రీకాకుళం జిల్లాలో ఈరోజు 15 వేల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు కేంద్ర మంత్రి వెల్లడించారు. కాలుష్య నివారణ, ఇంధన పొదుపు చర్యల్లో భాగంగానే సీఎం చంద్రబాబు సైకిల్ తొక్కాలని పిలుపునిచ్చారని రామ్మోహన్ తెలిపారు. దీనికి ప్రజల నుంచి విశేష స్పందన వస్తోందన్నారు. ఇటీవల 24 లక్షల మంది హైబ్రిడ్ విధానంలో పాల్గొని మహానాడు విజయవంతం చేయడం ఇంధన పొదుపు చర్యలకు ఒక అద్భుతమైన మోడల్ అని చెప్పుకొచ్చారు. ప్లాస్టిక్ రహిత ఆంధ్రాగా మారుద్దామన్నారు. ప్లాస్టిక్ మహమ్మారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జిల్లాలో 59 పాఠశాలలను నెట్ జీరో స్కూల్స్‌గా తీర్చిదిద్ది.. విద్యార్థుల్లో పర్యావరణ స్పృహ పెంపొందించామన్నారు. శ్రీకాకుళం పట్టణంలో రూ.కోటి వ్యయంతో ఎయిర్ క్వాలిటీ మానిటరింగ్ బోర్డును కేంద్రమంత్రి ఆవిష్కరించారు. ప్రకృతి పరిరక్షణకు ప్రజలందరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. సైకిల్ తొక్కడమనేది ఇంధన పొదుపు మాత్రమే కాదన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలంటే సైకిల్ తొక్కాలని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు.

# రాష్ట్రంలో 50 శాతం గ్రీన్ కవర్ లక్ష్యం

## - స్వచ్ఛతకు, పచ్చదనానికి ఏయూ ఆదర్శం కావాలి - పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యతన్న సీఎం చంద్రబాబు - ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఏయూలో మొక్క నాటిన సీఎం - స్టీల్ సిటీలో సీఎం సైకిల్ సవారీ - ఐదున్నర కి.మీ. ప్రయాణం








**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** రాష్ట్రంలో 50 శాతం గ్రీన్ కవర్ సాధించడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పని చేస్తోందని ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. రోజురోజుకూ పర్యావరణ సమతుల్యత దెబ్బతింటోందని... ఓవైపు విపరీతమైన ఎండలు, లేదంటే తుఫానులు వస్తున్నాయన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఆంధ్ర యూనివర్శిటీ ఇంజనీరింగ్ కాలేజ్ గ్రౌండ్‌లో నిర్వహించిన కార్యక్రమంలో శుక్రవారం ముఖ్యమంత్రి పాల్గొన్నారు. శాసన సభ స్పీకర్ అయ్యన్న పాత్రుడు, జిల్లా ప్రజా ప్రతినిధులు, అధికారులు దీనికి హాజరయ్యారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఏయూ గ్రౌండ్‌లో ముఖ్యమంత్రి మొక్క నాటారు. తిరుమల తరహాలో ఏయూ క్యాంపస్‌లోనూ గ్రీనరీ పెరగాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుతం క్యాంపస్‌లో 25 శాతమే గ్రీనరీ ఉందని...దీనిని 50 శాతానికి పెంచేలా చర్యలు తీసుకోవాలంటూ ఏయూ వీసీని సీఎం ఆదేశించారు. అనంతరం సీఎం మీడియాతో మాట్లాడు తూ... 'స్వచ్ఛత, పచ్చదనం, పర్యావరణానికి ఏయూ క్యాంపస్ ఆదర్శంగా మారాలి. నెట్ జీరో క్యాంపస్‌గా ఏయూను నిలపాలి. ఆంధ్ర యూనివర్శిటీకి 450 ఎకరాల సువిశాల క్యాంపస్ ఉంది. ఖాళీ ప్రదేశాల్లో చెట్లు పెంచడంతో పాటు... బిల్డింగుల మీద సోలార్ ప్యానెళ్లు ఏర్పాటు చేయాలి. క్యాంపస్‌కు అవసరమైన విద్యుత్‌ను సొంతంగా ఉత్పత్తి చేసుకోవాలి. ఇప్పటికే రూ. 5,18,000 విలువైన విద్యుత్ ఆదా అయింది. క్యాంపస్ ను బయో డైవర్శిటీ పార్కుగా తీర్చిదిద్దాలి. హాస్టళ్లు, కాలేజీల నుంచి వచ్చే చెత్త, చెట్ల ఆకులను కంపోస్ట్‌గా మార్చాలి. సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్, వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్, వ్యర్థాల నుంచి బయో గ్యాస్ ఉత్పత్తిపై దృష్టి పెట్టాలి. వేస్ట్ వాటర్ మేనేజ్మెంట్ చేపట్టాలి. క్యాంపస్ నుంచి ఒక్క చుక్క నీరు కూడా బయటకు వెళ్లకూడదు. శుద్ధి చేసిన నీటిని చెట్లకు ఉపయోగించాలి. పీఎన్జీ, ఎలక్ట్రికల్ స్టవ్స్ వంటలకు వినియోగించుకోవాలి. నెట్ జీరో విధానం అమలు చేయడానికి ప్రొఫెసర్స్ టీం ఏర్పాటు చేయాలి. పర్యావరణానికి సంబంధించి విద్యార్థులకు ఏయూ క్యాంపస్ ఓ నాలెడ్జ్ హబ్‌గా తయారవ్వాలి. ప్రపంచంలోని టాప్ నాలెడ్జ్ వర్సిటీల సరసన ఏయూను నిలపాలి. క్యాంపస్ లోపల ఎలక్ట్రికల్ సైకిళ్లను అందుబాటులోకి తీసుకురావాలి' అన్నారు.

**విశాఖలో కాలుష్య నియంత్రణ చర్యలు**

విశాఖలో కాలుష్యాన్ని తగ్గించేందుకు పోర్టు దగ్గర నుంచి మొదలుకుని అన్ని ప్రాంతాల్లోనూ ప్రత్యేక చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి చెప్పారు. మొక్కలు బాగా పెంచిన వాళ్లకే వచ్చే ఎన్నికల్లో టిక్కెట్లంటూ సీఎం సరదాగా వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో 2.5 కోట్ల సీడ్ బాల్స్‌తో గ్రీనరీ పెంచేలా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కృషి చేస్తున్నారని చెప్పారు. విశాఖలో సైక్లింగ్, వాకింగ్ కోసం ప్రత్యేక మార్గాలు ఏర్పాటు చేస్తామన్నారు. సైక్లింగ్ ద్వారా రెండు విధాలుగా లాభం ఉందని... కాలుష్యం తగ్గడమే కాకుండా ఫిట్‌నెస్ పెంచుకోవచ్చని సీఎం అన్నారు.


**సీఎం సైకిలింగ్...**

ఏయూ గ్రౌండ్స్‌లో నిర్వహించిన మీడియా సమావేశం అనంతరం పర్యావరణ పరిరక్షణపై అందరిలో చైతన్యం తెచ్చేలా విశాఖలో సీఎం సైకిల్‌పై ప్రయాణించారు. ఎర్రటి ఎండ కాస్తున్నా సీఎం ఉత్సాహంగా సైకిల్ తొక్కారు. దారి పొడవునా ప్రజలకు అభివాదం చేస్తూ సీఎం సైకిల్ ర్యాలీ చేపట్టారు. ఏయూ ఇంజినీరింగ్ కాలేజ్ గ్రౌండ్ నుంచి 3 టౌన్ పీఎస్ జంక్షన్, పోలమాంబ గుడి, వుడా పార్క్, వైఎంసీఏ, బీచ్ రోడ్ మీదుగా నోవోటెల్‌కు సైకిల్‌పై వెళ్లారు. మొత్తం ఐదున్నర కిలోమీటర్ల దూరాన్ని 21 నిమిషాల్లోనే చేరుకున్నారు. ముఖ్యమంత్రితో పాటు సైకిల్ ర్యాలీలో కేంద్ర మంత్రి రామ్మోహన్నాయుడు, జిల్లాకు చెందిన ప్రజా ప్రతినిధులు, అధికారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ఏపీలో సేఫ్ & స్మార్ట్ సిటీ నిర్వహణ కోసం ఉమ్మడి వర్కింగ్ గ్రూపు ఏర్పాటు

## - సెయింట్ పీటర్స్ బర్గ్ గవర్నమెంట్ రీజనల్ ఫారిన్ ఎఫైర్స్ విభాగం చీఫ్ ఎక్స్ పర్ట్ పోలినా పోలుఖినాతో మంత్రి లోకేష్ భేటీ







**సెయింట్ పీటర్స్ బర్గ్ (రష్యా):** సెయింట్ పీటర్స్ బర్గ్ గవర్నమెంట్ రీజనల్ ఫారిన్ ఎఫైర్స్ విభాగం చీఫ్ ఎక్స్ పర్ట్ పోలినా పోలుఖినాతో ఏపీ విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా సేఫ్ & స్మార్ట్ సిటీ కోసం పౌరులతో చర్చలు, డేటా ఆధారిత నగర నిర్వహణ, డిజిటల్ ఎడ్యుకేషన్, విశ్వసనీయ మౌలిక సదుపాయాల కల్పనపై చర్చించారు. పోలినా పోలుఖినా మాట్లాడుతూ... డిజిటలైజేషన్ ద్వారా సెయింట్ పీటర్స్‌బర్గ్ ఖర్చును తగ్గించి, రెండు లక్షల పని గంటలను ఆదా చేసిందని చెప్పారు. సెయింట్ పీటర్స్ బర్గ్‌లో అనుసరిస్తున్న ఉత్తమ పద్ధతులను పంచుకోవడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం - సెయింట్ పీటర్స్‌బర్గ్ గవర్నమెంట్ మధ్య ఒక వర్కింగ్ గ్రూప్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిని ప్రపంచంలో అత్యుత్తమ నగరంగా తీర్చిదిద్దాలని తాము కృతనిశ్చయంతో ఉన్నట్లు చెప్పారు. ఇందుకు సంబంధించిన పనులు ఇప్పటికే వేగవంతంగా కొనసాగుతున్నాయని తెలిపారు.

# స్వదేశీ జాగరణ మంచ్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం




**విజయవాడ, (రాజధాని వార్తలు):** ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని స్వదేశీ జాగరణ మంచ్ ఆధ్వర్యంలో విజయవాడలోని చల్లపల్లివారి వీధిలో మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వదేశీ జాగరణ మంచ్ ప్రాంత సంఘటనా మంత్రి రచ్చ శ్రీనివాస్, ప్రాంత మహిళా ప్రముఖ్ శ్రీపావని మాట్లాడుతూ గాలి, నీరు, భూమి మరియు జీవరాశుల సమాహారమే పర్యావరణమని తెలిపారు. ప్రస్తుతం మానవ కార్యకలాపాల వల్ల కాలుష్యం పెరిగి పర్యావరణ సమతుల్యత దెబ్బతింటోందని, జీవకోటి మనుగడకు మరియు భావి తరాల భవిష్యత్తు కోసం పర్యావరణ పరిరక్షణ అత్యంత అవసరమని పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణ ద్వారా జీవవైవిధ్యం, పరిశుభ్రమైన వాతావరణం మరియు ప్రకృతి సమతుల్యతను కాపాడవచ్చని వారు వివరించారు. స్వచ్ఛమైన గాలి, త్రాగునీరు, ఆహారం వంటి మానవుని ప్రాథమిక అవసరాలు ప్రకృతి నుంచే లభిస్తాయని, భూతాపం, వాతావరణ మార్పులు మరియు ప్రకృతి విపత్తుల తీవ్రతను తగ్గించడంలో పర్యావరణ సంరక్షణ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పర్యావరణ పరిరక్షణ కోసం పలు చట్టాలు, విధానాలను అమలు చేస్తున్నాయని, ముఖ్యంగా పర్యావరణ పరిరక్షణ చట్టం - 1986 ద్వారా పర్యావరణ సంరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యత కల్పించబడిందని వారు పేర్కొన్నారు. చివరగా, "మనం పర్యావరణాన్ని కాపాడితే, అది మనల్ని కాపాడుతుంది" అనే సందేశంతో ప్రతి పౌరుడు బాధ్యతాయుతంగా వ్యవహరించి పచ్చటి, స్వచ్ఛమైన మరియు సురక్షితమైన భూమిని భావితరాలకు అందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్వదేశీ జాగరణ మంచ్ ఎన్టీఆర్ జిల్లా మహిళా ప్రముఖ్ లీలకుమారి, గుంటూరు జిల్లా మహిళా ప్రముఖ్ రాజ్యలక్ష్మి, కృష్ణా జిల్లా మహిళా ప్రముఖ్ మాధవీలత, కమలకుమారి, శిరీష, శైలజ, రాజకుమారి, బలరామశర్మ, డా.భవాని శంకర్‌లు మరియు ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు.

# తుడా చైర్మన్‌ని కలిసిన చైర్ పర్సన్



**తిరుపతి, (రాజధాని వార్తలు):** తిరుపతి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డిని, ఆంధ్రప్రదేశ్ గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ చైర్‌పర్సన్ మన్నూరు సుగుణమ్మ మర్యాదపూర్వకంగా కలిశారు. తిరుపతితో పాటు తుడా పరిధిలోని ప్రాంతాలను మరింత ఆహ్లాదకరంగా, ఆకర్షణీయంగా తీర్చిదిద్దే అంశాలపై ఈ సందర్భంగా వారు ప్రధానంగా చర్చించారు.నగరంలో పచ్చదనం పెంపొందించడం, పార్కులు, ప్రధాన కూడళ్ల సుందరీకరణ పనులను ఎలా ముందుకు తీసుకెళ్లాలనే దానిపై ఇరువురు తమ అభిప్రాయాలను పంచుకున్నారు. భవిష్యత్తులో తుడా మరియు ఏపీ గ్రీనరీ బ్యూటిఫికేషన్ విభాగాలు సమన్వయంతో పనిచేసి, తిరుపతిని పర్యావరణ హితమైన, సుందరమైన నగరంగా అభివృద్ధి చేయాలని వారు ఆకాంక్షించారు.

# జూన్ 21న 25,000 మందితో యోగా : కలెక్టర్ లక్ష్మీ శా




**ఎన్టీఆర్ జిల్లా, (రాజధాని వార్తలు):** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆధ్వర్యంలో జూన్ 7 నుంచి జూన్ 21 వరకు రాష్ట్ర వ్యాప్తంగా యోగాంధ్ర 2026 నిర్వహించనున్నట్లు కలెక్టర్ లక్ష్మీ శా వెల్లడించారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం, ప్రతి ఇంటికీ యోగాను చేరువ చేయడం ప్రధాన లక్ష్యమన్నారు. 'థీమ్ యోగా' కార్యక్రమం ఈనెల 7న పోలీస్ సిబ్బందితో నిర్వహిస్తామన్నారు. ఆ తర్వాత పర్యాటక ప్రాంతాల్లో కూడా ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. పవిత్ర సంగమం దగ్గర 10వ తేదీన యోగాను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. జూన్ 15, 16, 17 తేదీల్లో యోగా ఒలింపియాడ్ పోటీలను ప్రభుత్వం నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. అన్ని కార్పొరేషన్స్, మున్సిపాలిటీ లెవెల్‌లో 5000 మందికి పైగా యోగా ట్రైనర్స్‌గా శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ 5000 మంది యోగా టీచర్స్.. ప్రజలకు యోగా శిక్షణ కార్యక్రమాలను 15 రోజుల పాటు నిర్వహిస్తారని తెలిపారు. ప్రజలకు సులభంగా అందుబాటులో ఉండేలాగా ఆయా ప్రదేశాలలో యోగా సాధన ద్వారా అధిక సంఖ్యలో ప్రజల భాగస్వామ్యాన్ని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. బీఆర్‌టీఎస్ రోడ్డులో నిత్య యోగా కార్యక్రమం జరుగుతోందన్నారు. జూన్ 21న అమరావతి మిషన్ బైపాస్ బ్రిడ్జ్ వద్ద కృష్ణా నదిపై పెద్దఎత్తున యోగా కార్యక్రమాన్ని నిర్వహిస్తామని కలెక్టర్ అన్నారు. ఇందులో దాదాపు 25,000 మంది పాల్గొంటారని తెలిపారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ యోగా కార్యాక్రమంలో పాల్గొననున్నట్లు చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని చోట్లా కలిపి దాదాపు కోటి మంది ఈ యోగా సాధనలో పాల్గొంటారని అంచనా వేస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీ శా పేర్కొన్నారు.

**పోలీస్ థీమ్‌తో 'యోగాంజలి 2026': సీపీ**

సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో యోగాంజలి 2026 కార్యక్రమాన్ని పోలీస్ థీమ్‌తో నిర్వహించేందుకు నిర్ణయించామని సీపీ రాజశేఖర్ బాబు తెలిపారు. డ్రగ్స్‌పై దండయాత్ర 2.0 లో భాగంగా గంజాయి వినియోగిస్తున్న చాలా మందిని గుర్తించామన్నారు. వారితో ఒక యోగా శిబిరాన్ని ఏర్పాటు చేయాలని భావిస్తున్నామని తెలిపారు. గంజాయి కేసుల్లో డ్రగ్ పాజిటివ్‌గా గుర్తించిన వారందరినీ ఈసారి ఈ 'యోగాంజలి 2026' కార్యక్రమంలో భాగస్వామ్యం చేస్తామని అన్నారు. పోలీస్ శాఖకు శారీరక దృఢత్వంతో పాటు మానసిక దృఢత్వం కూడా ఎంతో అవసరమన్నారు. అందుకే యోగా, మెడిటేషన్‌ను ఒక థీమ్‌గా తీసుకుని ముందుకు వెళ్తున్నామని చెప్పారు. జూన్ 7వ తేదీ బీఆర్‌టీఎస్ రోడ్‌లో సుమారు 3,000 నుంచి 4,000 మందితో పెద్ద ఎత్తున యోగా కార్యక్రమాన్ని నిర్వహించబోతున్నామని తెలిపారు. జూన్ 21వ తేదీ అంతర్జాతీయ యోగా దినోత్సవం రోజున 25,000 మందితో కృష్ణా నది బ్రిడ్జ్‌పైన యోగా నిర్వహించనున్నామని సీపీ వెల్లడించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా, అద్భుతంగా నిర్వహిస్తామన్నారు. జూన్ 7 నుంచి 21 వరకు 15 రోజుల పాటు జిల్లాలోని 28 పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టబోతున్నామన్నారు. ఈ కార్యక్రమ ప్రారంభోత్సవానికి రావాల్సిందిగా హోం మంత్రి వంగలపూడి అనితను ఆహ్వానించినట్లు సీపీ రాజశేఖర్ బాబు పేర్కొన్నారు.

# సినిమా టికెట్లు ధరలు పెంచడం దారుణం : కే.నారాయణ

**గూడూరు, (రాజధాని వార్తలు):** రామ్ చరణ్ నటించిన పెద్ది సినిమా ప్రీమియర్ షో,వారం రోజులపాటు అధిక ధరలుకి టికెట్ ధరలు విక్రయించుకునేందుకు అనుమతులు మంజూరు చేయడం బాధాకరమని సిపిఐ జాతీయ నాయకులు నారాయణ వెల్లడించారు.

గురువారం గూడూరు పట్టణంలోని పెద్ది సినిమా విడుదల థియేటర్ వద్ద సిపిఐ జాతీయ నాయకులు నారాయణ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్ది సినిమా విడుదల సందర్భంగా ప్రీమియర్ షో మరియు వారం రోజుల పాటు అధికారులు అమ్ముకోవచ్చని అనుమతులు ఇవ్వడం బాధాకరమని అన్నారు. గతంలో సినిమాలు చూసేందుకు ప్రజలు ఎక్కువగా వచ్చే వారిని అధిక ధరల కారణంగా నేడు పేద మధ్యతరగతి ఎవరూ రావడం లేదని ధరలు ఇలాగే పెంచుకుంటూ పోతే సినీ పరిశ్రమ చాలా ఇబ్బందులు గురికావాల్సి వస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా నాయకులు సిహెచ్ ప్రభాకర్, గూడూరు నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి శశి, నగర కార్యదర్శి సునీల్, చిల్లకూరు మండల కార్యదర్శి రమేష్ ఉన్నారు.

# చెస్ టోర్నమెంట్ విజయవంతం...దేశవ్యాప్తంగా, విదేశాల నుండి 943 మంది క్రీడాకారుల భాగస్వామ్యం

**అమరావతి, (రాజధాని వార్తలు):** VIT-AP యూనివర్సిటీ మరియు ఆంధ్ర చెస్ అసోసియేషన్ సంయుక్తంగా నిర్వహించిన 'VIT-AP 1వ అమరావతి FIDE రేటింగ్ చెస్ టోర్నమెంట్' జూన్ 8, 2026 సాయంత్రం విజయవంతంగా ముగిసింది. ఆంధ్రప్రదేశ్‌లో చెస్ మరియు మేధోపరమైన క్రీడల ప్రోత్సాహంలో ఇది ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలిచింది. జూన్ 1, 2026న ప్రారంభమైన ఈ ఎనిమిది రోజుల టోర్నమెంట్‌కు దేశవ్యాప్తంగా విదేశాల నుండి చెస్ క్రీడాకారుల నుండి అద్భుతమైన స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో మొత్తం 943 మంది క్రీడాకారులు (21 రాష్ట్రాలు మరియు 2 దేశాల నుండి) పాల్గొన్నారు. వీరిలో 669 మంది అంతర్జాతీయ రేటింగ్ కలిగిన క్రీడాకారులు, 76 మంది 'టైటిల్' పొందిన క్రీడాకారులు (ఇంటర్నేషనల్ మాస్టర్స్, క్యాండిడేట్ మాస్టర్స్, FIDE మాస్టర్స్, ఇతర ప్రముఖ పోటీదారులు) ఉన్నారు. 4 ఏళ్ల వయస్సు గల చిన్నారుల నుండి అనుభవజ్ఞులైన చెస్ దిగ్గజాల వరకు పాల్గొనడం ద్వారా ఈ టోర్నమెంట్ గొప్ప సమగ్రతను చాటి చెప్పింది. వివిధ విభాగాలలో విజేతలకు నగదు బహుమతులు మరియు ట్రోఫీలు అందజేశారు. మొత్తం రూ. 30 లక్షల నగదు బహుమతిని విజేతలకు పంపిణీ చేశారు. ఈ ఛాంపియన్‌షిప్ అనేకమంది ప్రముఖులు, ప్రజా ప్రతినిధుల దృష్టిని ఆకర్షించింది, వారు టోర్నమెంట్ జరుగుతున్న సమయంలో దీనిని సందర్శించారు. జూన్ 1, 2026న జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమానికి డిజిపి, పోలీస్ ఫోర్స్ అధిపతి హరీష్ కుమార్ గుప్తా, యాంటీ-నార్కోటిక్స్ సెల్ ఐజి ఆకే రవి కృష్ణ మరియు గుంటూరు ఎస్పీ వాకుల్ జిందాల్ హాజరై టోర్నమెంట్‌ను అధికారికంగా ప్రారంభించారు.

తదుపరి సందర్శనలు:







జూన్ 3, 2026: గౌరవనీయులైన క్రీడలు, యువజన వ్యవహారాలు మరియు రవాణా శాఖ మంత్రి ఎం.రామ్ ప్రసాద్ రెడ్డి. జూన్ 4, 2026: స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ చైర్మన్ రవి నాయుడు. జూన్ 5, 2026: గౌరవనీయులైన బిసి సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత; వీరు ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన మొక్కలు నాటే కార్యక్రమంలో కూడా పాల్గొన్నారు. తరువాత రోజు, గౌరవనీయులైన కార్మిక, ఫ్యాక్టరీల మంత్రి వాసంశెట్టి సుభాష్.
జూన్ 6, 2026: చైర్‌పర్సన్, ఏపి మహిళా కమిషన్, రాయపాటి శైలజ; డైరెక్టర్, AIIMS మంగళగిరి, డా.అహంతేమ్ శాంతా సింగ్; మరియు చీఫ్ ఇంజనీర్, ాూజ=ణూ, వీ. వెంకటేశ్వరరావు. జూన్ 7, 2026: కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్, గుంటూరు, సి.ఎం. సాయికాంత్ వర్మ. ముగింపు సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన విఐటి-ఏపి విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డా.పి.అరుళ్మొళివర్మన్ మాట్లాడుతూ, "మొదటి అమరావతి ఫిడే రేటింగ్ ఓపెన్ చెస్ టోర్నమెంట్‌కు లభించిన అద్భుతమైన స్పందనకు మేము చాలా సంతోషిస్తున్నాము. దేశం నలుమూలల నుండి, విదేశాల నుండి దాదాపు వెయ్యి మంది క్రీడాకారులను ఒకచోట చేర్చడం, విద్యా, క్రీడలు ,సంపూర్ణ అభివృద్ధిలో శ్రేష్ఠతకు కేంద్రంగా విఐటి-ఏపి యొక్క పెరుగుతున్న స్థాయిని ప్రతిబింబిస్తుంది. ప్రతిభ, వ్యూహాత్మక ఆలోచన, అంతర్జాతీయ క్రీడా ప్రమాణాలను పెంపొందించే కార్యక్రమాలకు మద్దతు ఇవ్వడానికి మేము కట్టుబడి ఉన్నాము." విఐటి-ఏపి విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్, గౌరవ అతిథి డా.జగదీష్ చంద్ర వ్యాఖ్యానిస్తూ: "ఇంతటి భారీ టోర్నమెంట్‌ను విజయవంతంగా నిర్వహించడం అనేది మా నిర్వాహక కమిటీలు, వాలంటీర్లు, అధ్యాపకులు, సిబ్బంది, భాగస్వాముల యొక్క నిశితమైన ప్రణాళిక, సమష్టి కృషి, అంకితభావానికి నిదర్శనం. ఈ కార్యక్రమాన్ని ఒక చిరస్మరణీయ విజయంగా మలచడంలో తమ ఉనికి, ప్రోత్సాహంతో దోహదపడిన పాల్గొన్న వారందరికీ, అధికారులకు మరియు ప్రముఖులకు మేము కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము." కె.వి.వి. ఆంధ్ర చెస్ అసోసియేషన్ చైర్మన్ శర్మ తన ప్రశంసలను వ్యక్తం చేస్తూ ఇలా అన్నారు: "మొదటి అమరావతి ఫిడే రేటింగ్ ఓపెన్ చెస్ టోర్నమెంట్ ఆంధ్రప్రదేశ్‌లోని చెస్ ఈవెంట్‌లకు ఒక కొత్త ప్రమాణాన్ని నెలకొల్పింది. VIT-AP విశ్వవిద్యాలయం అందించిన అద్భుతమైన మౌలిక సదుపాయాలు, ఆతిథ్యం, సంస్థాగత మద్దతు క్రీడాకారులకు ఒక అత్యుత్తమ పోటీ వాతావరణాన్ని సృష్టించాయి. ఈ భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసి, భారతదేశ చెస్ క్యాలెండర్‌లో అమరావతిని ఒక ప్రముఖ గమ్యస్థానంగా తీర్చిదిద్దాలని మేము ఆశిస్తున్నాము." ఈ టోర్నమెంట్, ఔత్సాహిక ,వృత్తిపరమైన చెస్ క్రీడాకారులకు ఫిడే రేటింగ్ పాయింట్లను సంపాదించుకోవడానికి ఒక విలువైన వేదికను అందించడమే కాకుండా, క్రీడా నైపుణ్యానికి ,మేధో పోటీకి ఒక ముఖ్యమైన కేంద్రంగా అమరావతి ఆవిర్భావాన్ని కూడా బలపరిచింది. ఆంధ్ర చెస్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ సురేష్ మాట్లాడుతూ, "భారతదేశం నలుమూలల నుండి ,విదేశాల నుండి అద్భుతమైన భాగస్వామ్యం, చెస్ యొక్క పెరుగుతున్న ప్రజాదరణను, ఈ టోర్నమెంట్‌పై చెస్ కమ్యూనిటీ ఉంచిన నమ్మకాన్ని ప్రతిబింబిస్తుంది. ఇంతటి ఉన్నత ప్రమాణాలతో కూడిన కార్యక్రమాన్ని అందించడానికి మాతో భాగస్వామ్యం అయినందుకు VIT-AP విశ్వవిద్యాలయానికి మేము కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. ఈ టోర్నమెంట్ అన్ని వయసుల క్రీడాకారులకు పోటీ పడటానికి, నేర్చుకోవడానికి, వారి చెస్ ప్రయాణంలో పురోగతి సాధించడానికి ఒక అద్భుతమైన వేదికను అందించింది." అని అన్నారు. ఈ సందర్భంగా VIT-AP విశ్వవిద్యాలయం విద్యార్థి సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ఖదీర్ పాషా, శారీరక విద్య డైరెక్టర్ డాక్టర్ ఎన్.రామచంద్రరావు, ఆంధ్ర చెస్ అసోసియేషన్ కార్యదర్శి జగదీష్ కూడా పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం - పారదర్శక పరిపాలనే మా లక్ష్యం

## - సాంకేతిక సంస్కరణలతో దేశానికే ఆదర్శంగా ఆంధ్రప్రదేశ్ సివిల్ సప్లైస్ శాఖ : రాష్ట్ర ఆహార & పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్







**అమరావతి, (రాజధాని వార్తలు):** రాష్ట్రంలో రైతు సంక్షేమాన్ని కేంద్ర బిందువుగా తీసుకుని, పారదర్శకత, సాంకేతికత, వేగవంతమైన సేవల సమన్వయంతో సివిల్ సప్లైస్ శాఖ గత రెండు సంవత్సరాల్లో చారిత్రాత్మక సంస్కరణలను అమలు చేసి దేశవ్యాప్తంగా ఆదర్శంగా నిలిచిందని రాష్ట్ర ఆహార & పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. రైతు ఎక్కడా ఇబ్బందులు పడకుండా, ధాన్యం కొనుగోళ్లలో సంపూర్ణ పారదర్శకత, తక్షణ చెల్లింపులు, మధ్యవర్తుల నిర్మూలన, వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. సోమవారం రాష్ట్ర సచివాలయం ప్రచార విభాగంలో ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నాయకత్వంలో, ఉప ముఖ్యమంత్రి మార్గదర్శకత్వంలో, ప్రజాప్రతినిధులు, జిల్లా యంత్రాంగం, కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు, సివిల్ సప్లైస్ కార్పొరేషన్ అధికారులు, రైతు సహాయక కేంద్రాల సిబ్బంది, వ్యవసాయ శాఖ, పౌర సరఫరాల శాఖ మరియు అనుబంధ శాఖల సమన్వయంతో ఈ విజయాలు సాధ్యమయ్యాయని తెలిపారు.

**రైతుకు ప్రథమ ప్రాధాన్యత...**

రైతు కష్టపడి పండించిన ప్రతి గింజకు గౌరవం దక్కేలా, ధాన్యం విక్రయంలో ఎటువంటి అవాంతరాలు లేకుండా ప్రభుత్వం సమగ్ర చర్యలు చేపట్టిందన్నారు. రైతు సంక్షేమాన్ని కేంద్రబిందువుగా తీసుకుని, పారదర్శకత, వేగవంతమైన చెల్లింపులు, సాంకేతిక ఆధారిత సేవలతో దేశంలోనే ఆదర్శవంతమైన ధాన్యం కొనుగోలు విధానాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ ఖరీఫ్, రబీ సీజన్లలో కలిపి రాష్ట్రవ్యాప్తంగా 17.97 లక్షల మంది రైతుల నుండి 1.29 కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించడం జరిగిందని తెలిపారు. గత రెండు సంవత్సరాల్లో సుమారు రూ.30,361 కోట్ల విలువైన ధాన్యం కొనుగోళ్లు నిర్వహించి, రైతులకు సకాలంలో చెల్లింపులు చేయడం జరిగిందన్నారు. రైతులకు చెల్లింపుల విషయంలో అత్యంత వేగవంతమైన విధానాన్ని అమలు చేస్తూ, 90 శాతం చెల్లింపులు 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లో జమ చేయగా, మిగిలిన చెల్లింపులు కూడా 48 గంటలు దాటకుండా పూర్తిచేసినట్లు పేర్కొన్నారు. రైతులు ఎక్కడా ఇబ్బందులు పడకుండా, చెల్లింపుల్లో జాప్యం లేకుండా, పూర్తి పారదర్శకతతో ప్రభుత్వం పనిచేస్తోందని ఆయన స్పష్టం చేశారు.

**సాంకేతిక సంస్కరణలు - దేశంలోనే తొలిసారి వాట్సాప్ ద్వారా ధాన్యం విక్రయం:**

రైతులకు మరింత సులభమైన, పారదర్శకమైన సేవలు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం సాంకేతికతను సమర్థవంతంగా వినియోగిస్తూ దేశంలోనే తొలిసారిగా వాట్సాప్ ఆధారిత ధాన్యం నమోదు మరియు విక్రయ విధానాన్ని అమలు చేసినట్లు తెలిపారు. ఈ వినూత్న వ్యవస్థ ద్వారా రైతులు ఎటువంటి మధ్యవర్తుల అవసరం లేకుండా నేరుగా తమ ధాన్యాన్ని నమోదు చేసి విక్రయించే అవకాశం పొందుతున్నారన్నారు. ఇప్పటికే 40 వేల మందికి పైగా రైతులు ఈ విధానాన్ని వినియోగించుకుని సుమారు 3.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని నేరుగా సివిల్ సప్లైస్ కార్పొరేషన్‌కు విక్రయించినట్లు ఆయన తెలిపారు. ఈ సంస్కరణ ద్వారా మధ్యవర్తుల జోక్యం గణనీయంగా తగ్గడమే కాకుండా, రైతులకు పారదర్శక వ్యవస్థలో నేరుగా లాభం చేకూరిందని ఆయన పేర్కొన్నారు.

**వర్షాలు - తుఫానుల సమయంలో రైతులకు రక్షణ:**

వర్షాకాలంలో ధాన్యం తడవకుండా కాపాడేందుకు దేశంలోనే తొలిసారిగా చిన్న, సన్నకారు రైతులకు రూ.50 కోట్లు విలువైన టార్పాలిన్లు ఉచిత పంపిణీ చేసినట్లు మంత్రి తెలిపారు. తుఫానులకు గురయ్యే ప్రాంతాలను ముందుగానే గుర్తించి రైతు సహాయక కేంద్రాల ద్వారా ఈ సేవలు అందించామని పేర్కొన్నారు.

**"దీపం--2" పథకం -- కోట్లాది కుటుంబాలకు ఉచిత గ్యాస్ సిలిండర్ల లబ్ధి:**

"దీపం-2" పథకం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం రాజకీయాలకు అతీతంగా అర్హులైన కుటుంబాలకు సంవత్సరానికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందిస్తూ ప్రజలకు ఇచ్చిన హామీని సమర్థవంతంగా అమలు చేస్తోందన్నారు. రాష్ట్రంలోని 1.08 కోట్ల గ్యాస్ కనెక్షన్లను లక్ష్యంగా తీసుకుని అమలు చేస్తున్న ఈ కార్యక్రమం ద్వారా కుటుంబాలపై గ్యాస్ వ్యయభారం తగ్గించి, సాధారణ ప్రజలకు ఆర్థిక ఊరటనందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ పథకం కింద ఇప్పటివరకు పలు విడతల్లో భారీ స్థాయిలో సబ్సిడీని నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేసినట్లు వెల్లడించారు. మొదటి విడతలో 97.36 లక్షల సిలిండర్లకు రూ.764 కోట్ల సబ్సిడీ, రెండో విడతలో 93.83 లక్షల సిలిండర్లకు రూ.777 కోట్లు, మూడో విడతలో 94.81 లక్షల సిలిండర్లకు రూ.791 కోట్లు, నాలుగో విడతలో 92.28 లక్షల సిలిండర్లకు రూ.760 కోట్ల రాయితీ నేరుగా ఖాతాల్లో జమ చేసినట్లు తెలిపారు. ఐదో విడత అమలుకు ఇప్పటికే ఆయిల్ మార్కెటింగ్ సంస్థలకు రూ.300 కోట్లు అడ్వాన్సుగా విడుదల చేసినట్లు ఆయన తెలిపారు. దేశంలోనే అత్యంత విస్తృత స్థాయిలో అమలవుతున్న సంక్షేమ పథకాలలో "దీపం-2" ఒకటిగా నిలిచి, కోట్లాది కుటుంబాలకు ప్రత్యక్ష ఆర్థిక లబ్ధి చేకూరుస్తోందని మంత్రి తెలిపారు.

**స్మార్ట్ రేషన్ కార్డులు - వినూత్న డిజిటల్ సంస్కరణ:**

ప్రజలకు మరింత పారదర్శకమైన, సులభమైన మరియు సాంకేతిక ఆధారిత సేవలు అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం వినూత్న డిజిటల్ సంస్కరణగా క్యూఆర్ కోడ్ ఆధారిత స్మార్ట్ రేషన్ కార్డులను ప్రవేశపెట్టిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 1.49 కోట్ల కుటుంబాలకు ఈ స్మార్ట్ కార్డులు అందజేసినట్లు తెలిపారు. "One Nation - One Ration Card" విధానంలో భాగంగా రాష్ట్రంలోని ఏ రేషన్ దుకాణంలోనైనా లబ్ధిదారులు తమకు కేటాయించిన సరుకులను పొందే విధంగా ఈ వ్యవస్థను రూపొందించినట్లు పేర్కొన్నారు. కుటుంబ సభ్యుల వివరాలను డిజిటల్ రూపంలో సమగ్రంగా పొందుపరిచిన ఈ కార్డులు ాూవీ కార్డు తరహాలో సులభ వినియోగానికి అనుకూలంగా ఉండటంతో పాటు, రేషన్ పంపిణీలో పారదర్శకతను మరింత పెంచాయని తెలిపారు. సాంకేతికతను ప్రజా సంక్షేమంతో అనుసంధానిస్తూ, దళారుల జోక్యానికి అవకాశం లేకుండా, నిజమైన లబ్ధిదారులకు సేవలు చేరే విధంగా అమలు చేస్తున్న ఈ స్మార్ట్ రేషన్ కార్డులు దేశంలోనే ఒక ఆదర్శవంతమైన సంస్కరణగా నిలిచిందని ఆయన తెలిపారు.

**వృద్ధులు --దివ్యాంగులకు ఇంటి వద్దకే రేషన్ సేవ:**

సామాజిక భద్రతకు అత్యున్నత ప్రాధాన్యత ఇస్తూ, దేశంలోనే తొలిసారిగా వృద్ధులు మరియు దివ్యాంగులకు ఇంటి వద్దకే రేషన్ సరఫరా చేసే వినూత్న కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 16.88 లక్షల మంది వృద్ధులు, దివ్యాంగులకు ఈ సేవలను అందిస్తున్నట్లు తెలిపారు. లబ్ధిదారులు రేషన్ దుకాణాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా, రేషన్ డీలర్లు E-POS పరికరాలతో నేరుగా వారి ఇళ్ల వద్దకు వెళ్లి బయోమెట్రిక్ ధృవీకరణ అనంతరం సరుకులు అందిస్తున్నారని పేర్కొన్నారు. ఈ విధానం ద్వారా వృద్ధులు, దివ్యాంగులు ఎదుర్కొనే ఇబ్బందులు గణనీయంగా తగ్గడమే కాకుండా, సంక్షేమ సేవలను మరింత గౌరవప్రదంగా, సులభంగా అందించే దిశగా ప్రభుత్వం ముందడుగు వేసిందని తెలిపారు. సాంకేతికతను మానవీయ దృక్పథంతో అనుసంధానిస్తూ అమలు చేస్తున్న ఈ కార్యక్రమం దేశవ్యాప్తంగా ఆదర్శంగా నిలిచిందని తెలిపారు.

**సూపర్ ఫైన్ రైస్ - విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం:**

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మరింత నాణ్యమైన ఆహారం అందించాలనే లక్ష్యంతో, డొక్కా సీతమ్మ పేరుతో సూపర్ ఫైన్ రైస్‌తో మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోందని మంత్రి తెలిపారు. ఈ వినూత్న నిర్ణయం ద్వారా ప్రభుత్వ పాఠశాలలు మరియు సంక్షేమ వసతి గృహాల్లో చదువుతున్న లక్షలాది విద్యార్థులకు మెరుగైన నాణ్యత గల బియ్యం అందుతున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోని రైతుల వద్ద నుంచి సుమారు 2.25 లక్షల క్వింటాళ్ల సూపర్ ఫైన్ రైస్ సేకరించి, 25 కిలోల ప్యాకెట్ల రూపంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 41 వేల ప్రభుత్వ పాఠశాలలు మరియు 4 వేల సంక్షేమ హాస్టళ్లకు సరఫరా చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ బియ్యం సంచులపై రైతుల వివరాలను ముద్రించడం ద్వారా రైతుకు గౌరవం కల్పించడంతో పాటు, వ్యవసాయం మరియు విద్యా సంక్షేమాన్ని అనుసంధానించే ప్రత్యేక కార్యక్రమంగా దీన్ని రూపొందించినట్లు పేర్కొన్నారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారం, రైతులకు మెరుగైన మద్దతు అనే ద్వంద లక్ష్యాలతో అమలు చేస్తున్న ఈ కార్యక్రమం దేశంలోనే ఒక వినూత్న సంస్కరణగా నిలిచిందని ఆయన స్పష్టం చేశారు.

**పారదర్శకతలో ఆంధ్రప్రదేశ్‌కు జాతీయ గుర్తింపు:**

రేషన్ పంపిణీ వ్యవస్థలో పూర్తి పారదర్శకత, నిజమైన లబ్ధిదారుల గుర్తింపు మరియు సాంకేతిక ఆధారిత పరిపాలన లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన జుఖ్జ ప్రక్రియలో ఆంధ్రప్రదేశ్ దేశవ్యాప్తంగా అగ్రస్థానంలో నిలిచిందని తెలిపారు. రాష్ట్రంలోని రేషన్ కార్డులలో 99.06 శాతం జుఖ్జ విజయవంతంగా పూర్తి చేసి, దేశంలోనే అత్యుత్తమ పనితీరు కనబరిచిన రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ గుర్తింపు పొందినట్లు వెల్లడించారు. ఈ ప్రక్రియ ద్వారా అర్హులైన లబ్ధిదారులకు మాత్రమే సంక్షేమ పథకాల ప్రయోజనాలు చేరేలా చేయడమే కాకుండా, పారదర్శకత, బాధ్యతాయుత పరిపాలన మరియు డిజిటల్ సంస్కరణల అమలులో రాష్ట్ర ప్రభుత్వం మరో మైలురాయిని సాధించిందని పేర్కొన్నారు.

**అక్రమాలపై ఉక్కుపాదం - పారదర్శక పంపిణీ వ్యవస్థకు కట్టుదిట్టమైన చర్యలు:**

ప్రజలకు అందాల్సిన సంక్షేమ సరుకులు దారి మళ్లకుండా, పంపిణీ వ్యవస్థ పూర్తిగా పారదర్శకంగా కొనసాగేందుకు ప్రభుత్వం కఠిన చర్యలు చేపడుతోందని తెలిపారు. అక్రమ రవాణా, నిల్వలు మరియు దుర్వినియోగంపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి రాష్ట్రవ్యాప్తంగా విస్తృత స్థాయిలో తనిఖీలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ చర్యల్లో భాగంగా ఇప్పటివరకు 5,354 కేసులు నమోదు చేయగా, 7,32,675 క్వింటాళ్ల బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. ప్రజా ధనం దుర్వినియోగం కాకుండా, ప్రభుత్వం ఖర్చు చేస్తున్న ప్రతి రూపాయి నిజమైన లబ్ధిదారులకే చేరేలా నిరంతర పర్యవేక్షణ కొనసాగుతోందని స్పష్టం చేశారు. పారదర్శకత, బాధ్యతాయుత పరిపాలన మరియు అవినీతి రహిత పంపిణీ వ్యవస్థ లక్ష్యంగా ప్రభుత్వం రాజీ లేకుండా చర్యలు కొనసాగిస్తోందని మంత్రి స్పష్టం చేశారు.

**గత ప్రభుత్వ బకాయిల చెల్లింపు - రైతులకు ఆర్థిక ఊరటనిచ్చిన ప్రభుత్వం:**

గత ప్రభుత్వ కాలంలో రైతులకు చెల్లించాల్సి ఉండి పెండింగ్‌లో ఉన్న వేల కోట్ల రూపాయల బకాయిలను ప్రస్తుత ప్రభుత్వం ప్రాధాన్యతగా తీసుకుని విడుదల చేసినట్లు తెలిపారు. రైతులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోకుండా, వారికి రావాల్సిన నిధులు సకాలంలో అందేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందన్నారు. ఈ క్రమంలో ఒక విడతలో రూ.1000 కోట్లు, మరో విడతలో రూ.674 కోట్లు రైతుల ఖాతాల్లో నేరుగా జమ చేసినట్లు వెల్లడించారు. రైతుల పట్ల ప్రభుత్వ నిబద్ధతను చాటుతూ, పెండింగ్ బకాయిల సమస్యను పరిష్కరించడం ద్వారా రైతాంగానికి ఆర్థిక భరోసా కల్పించామని పేర్కొన్నారు.

**భవిష్యత్ లక్ష్యాలు - పోషకాహారం, సాంకేతిక సేవలకు మరింత ప్రాధాన్యత :**

ప్రజలకు మరింత నాణ్యమైన, పోషక విలువలతో కూడిన సరుకులు అందించడంతో పాటు సాంకేతిక ఆధారిత సేవలను విస్తరించే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. భవిష్యత్తులో ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా మిల్లెట్స్ పంపిణీ చేపట్టడంతో పాటు, పామ్ ఆయిల్ మరియు సన్‌ఫ్లవర్ ఆయిల్‌ను అందుబాటులోకి తీసుకు రావడానికి చర్యలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. అదేవిధంగా వినియోగదారులకు మరింత సులభమైన, పారదర్శకమైన మరియు సాంకేతికత ఆధారిత సేవలు అందించేందుకు కొత్త సంస్కరణలను అమలు చేయనున్నట్లు వెల్లడించారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని సంక్షేమం, పోషకాహారం మరియు డిజిటల్ సేవల సమన్వయంతో ప్రజా పంపిణీ వ్యవస్థను మరింత బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.

**సిబ్బందికి ప్రత్యేక అభినందనలు:**

రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ కార్యక్రమాలు, ధాన్యం కొనుగోళ్లు, పారదర్శక పంపిణీ వ్యవస్థ మరియు సాంకేతిక సంస్కరణల విజయవంతమైన అమలుకు కృషి చేసిన జిల్లా యంత్రాంగం, సివిల్ సప్లైస్ అధికారులు, రైతు సహాయక కేంద్రాల సిబ్బంది, రేషన్ డీలర్లు మరియు సాంకేతిక బృందాలకు మంత్రి ప్రత్యేక అభినందనలు తెలిపారు. క్షేత్ర స్థాయిలో అంకితభావంతో పనిచేస్తూ రైతులు, వినియోగదారులకు సమర్థవంతమైన సేవలు అందిస్తున్న ప్రతి ఉద్యోగి ప్రభుత్వ విజయాల్లో భాగస్వామి అని పేర్కొన్నారు.

రైతు సంక్షేమం, వినియోగదారుల రక్షణ మరియు పారదర్శక పరిపాలన అనే మూడు ప్రధాన లక్ష్యాలతో రాష్ట్ర ప్రభుత్వం మరింత సమర్థవంతంగా ముందుకు సాగుతుందని మంత్రి స్పష్టం చేశారు. రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కమిషనర్ కె.కన్నబాబు, సివిల్ సప్లైస్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ డిల్లీ రావు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# సంపాదకీయం

## ఆశల సంక్షోభం

ఒకప్పుడు భారతదేశపు తదుపరి ఆర్థిక చోదక శక్తిగా ఊహించుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో, ప్రస్తుత ఉపాధి ముఖచిత్రం ఒక కఠినమైన నిజాన్ని మన ముందుంచుతోంది. ఇటీవలి కాలపరిమితి శ్రమశక్తి సర్వే గణాంకాల ప్రకారం, రాష్ట్రంలో నిరుద్యోగిత రేటు 8.2% గా ఉంది, ఇది జాతీయ సగటు అయిన 5.2% కంటే చాలా ఎక్కువ. ఈ సంక్షోభం రాష్ట్రంలోని యువత, గ్రామీణ జనాభాలో మరింత స్పష్టంగా కనిపిస్తోంది, ఇది ఇక్కడి లోతైన నిర్మాణ లోపాలను తెలియ జేస్తోంది. అయితే ఇక్కడ ఒక కీలకమైన ప్రశ్న తలెత్తుతోంది: సుదీర్ఘమైన తీరప్రాంతం, ఉన్నత విద్యావంతులైన యువత, అపారమైన భౌగోళిక ప్రాధాన్యత కలిగిన రాష్ట్రం, తన యువ తకు స్థిరమైన ఉపాధి అవకాశాలను కల్పించడంలో ఎందుకు విఫలమవుతోంది?

1. రాజధాని ప్రతిష్టంభన, విధానపరమైన పక్షపాతం

ఈ సమస్యలో ప్రధానమైన అంశం రాష్ట్ర రాజధాని అమరావతి చుట్టూ తిరిగే అనిశ్చిత రాజకీయాలు. ఐటీ, సర్వీసెస్, తయారీ రంగాలలో 50,000 కంటే ఎక్కువ ఉద్యోగాలను సృష్టించగల శక్తివంతమైన ఆర్థిక వ్యవస్థగా దీనిని మొదట భావించారు. కానీ, ఈ ప్రాజెక్ట్ కొన్నేళ్లుగా రాజకీయ సందిగ్ధతల్లో చిక్కుకుపోయింది. ఆలస్యం వల్ల జరిగిన నష్టం: ప్రపంచ బ్యాంకు వంటి అంతర్జాతీయ సంస్థలు నిధులతో మళ్లీ ముందుకు వచ్చినప్పటికీ, సుదీర్ఘ ఆలస్యం వల్ల భారీ నష్టం జరిగింది. ఉపాధిని సృష్టించే ఒక అభివృద్ధి చెందుతున్న నగరానికి బదులుగా, ఆ ప్రాంతం ప్రస్తుతం కార్మికుల కొరత, ప్రాజెక్టుల నిలిపివేత వంటి తీవ్రమైన నిర్వహణ సమస్యలను ఎదుర్కొంటోంది. పెట్టుబడిదారుల వెనకడుగు: ప్రతి ఎన్నికల చక్రానికి విధానాలు మారే చోట కార్పొరేట్ సంస్థలు తమ పెట్టుబడులను పెట్టవు. రాష్ట్ర పరిపాలనా ప్రణాళికలో గతంలో జరిగిన మార్పులు పెట్టుబడిదారుల నమ్మకాన్ని దెబ్బతీశాయి. ఇది పెద్ద ఐటీ, పారిశ్రామిక సంస్థలను హైదరాబాద్, బెంగళూరు లేదా చెన్నై వంటి సురక్షితమైన, స్థిరమైన వాతావరణం వైపు వెళ్లేలా చేసింది.

2. పారిశ్రామిక మందగమనం, వ్యవసాయ సంక్షోభం

ఆంధ్రప్రదేశ్ ప్రస్తుతం ఒక క్లిష్టమైన ఆర్థిక పరివర్తనలో ఉంది. ఇక్కడ అదనపు శ్రమశక్తిని ఉపాధి వైపు మళ్లించడానికి వ్యవసాయ రంగం సరిపోవడం లేదు, అదే సమయంలో ఆ లోటును భర్తీ చేసే స్థాయిలో తయారీ, సేవా రంగాలు వేగంగా వృద్ధి చెందడం లేదు.

గ్రామీణ ఖాళీలు: ఈ సంక్షోభం వల్ల గ్రామీణ ప్రాంతాలు తీవ్రంగా ప్రభావితమవుతున్నాయి, అక్కడ నిరుద్యోగిత రేటు 8.5%కి చేరుకుంది. వ్యవసాయ రంగంలో నిరంతర ఇబ్బందులు, వ్యవసాయేతర జీవనోపాధి అవకాశాలు స్పష్టంగా లేకపోవడంతో, గ్రామీణ యువత దిక్కుతోచని స్థితిలో పడిపోయారు.

స్థిరపడని మీవీజు & స్టార్టప్ వ్యవస్థ:

రాష్ట్ర కేబినెట్ కొత్త ఏవియేషన్ విధానాలు లేదా గ్రీన్‌ఫీల్డ్ యూనివర్సిటీల వంటి ప్రణాళికలను ముందుకు తెస్తున్నప్పటికీ, ఈ భారీ పెట్టుబడుల ఫలితాలు సామాన్య ఉద్యోగార్థులకు చేరడానికి చాలా ఏళ్లు పడుతుంది. ప్రాంతీయ ఉపాధికి వెన్నుముకగా ఉండే స్థానిక సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల వ్యవస్థ.. నిబంధనల మార్పులు, బ్యాంక్ లోన్ల కొరత కారణంగా తీవ్రంగా నష్టపోయింది.

3. సంక్షేమ పథకాల వలయం వర్సెస్ సంపద సృష్టి

ఇటీవలి కాలంలో, ఆంధ్రప్రదేశ్‌లో పరిపాలనా విధానం ఎక్కువగా ప్రత్యక్ష నగదు బదిలీ పథకాలు, తాత్కాలిక, ఒప్పంద ఆధారిత లేదా సచివాలయ ఉద్యోగాల భర్తీ వైపు ఎక్కువగా మొగ్గు చూపింది. తక్షణ పేదరిక నిర్మూలనకు సంక్షేమ పథకాలు చాలా ముఖ్యమైనవే అయినప్పటికీ, అవి దీర్ఘకాలిక సంపద సృష్టికి మరియు పారిశ్రామిక వృద్ధికి ప్రత్యామ్నాయం కావు. తక్కువ వేతనాలతో కూడిన ప్రభుత్వ సంక్షేమ పంపిణీ ఉద్యోగాలు లేదా తాత్కాలిక కాంట్రాక్ట్ ఉద్యోగాలపై ఆధారప డటం అనేది నిరుద్యోగ సమస్యను తాత్కాలికంగా దాచిపెడు తుందే తప్ప శాశ్వతంగా పరిష్కరించదు. ఇంజనీరింగ్, ఫార్మసీ, బిజినెస్ మేనేజ్‌మెంట్ వంటి ప్రొఫెషనల్ డిగ్రీలు ఉన్న విద్యావంతులైన యువత ఆకాంక్షలను ఇవి నెరవేర్చలేవు.

4. గ్రామీణ ఉపాధి పథకాలలో అంతరాయాలు

గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ప్రధాన ఆసరాగా ఉన్న సాంప్రదాయ ఉపాధి మార్గాలు కూడా అపూర్వమైన హెచ్చుతగ్గులను ఎదుర్కొన్నాయి. పాత ఉపాధి హామీ పథకాల నుండి వికసిత్ భారత్ - గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్ (గ్రామీణ్) [VB-GRAMG] వంటి కొత్త విధానాల్లోకి మారే క్రమంలో వ్యవస్థాగత అంతరాయాలు ఏర్పడ్డాయి. ఈ విధాన మార్పుల సమయంలో, రాష్ట్రంలో సృష్టించబడిన మొత్తం పని దినాల సంఖ్య 23% పైగా పడిపోయింది. ఇది గ్రామీణ కుటుంబాల తక్షణ ఆర్థిక భద్రతను తీవ్రంగా తగ్గించి, యువతలో నిరాశను మరింత పెంచింది.

**మహిళా నిరుద్యోగిత సమస్య**

ఈ నిరుద్యోగ సంక్షేమ సమస్య అందరిలో ఒకేలా లేదు; ముఖ్యంగా మహిళల్లో ఇది చాలా తీవ్రంగా ఉంది. ఆంధ్రప్రదేశ్‌లో మహిళల సంయుక్త గ్రామీణ-పట్టణ నిరుద్యోగిత రేటు ఆందోళనకరంగా 10.1% కి చేరుకుంది, ఇది జాతీయ మహిళా సగటు కంటే దాదాపు రెట్టింపు. స్థానికంగా సురక్షితమైన ఉత్పాదక ఉద్యోగాలు లేకపోవడం, స్థానిక ఆర్థిక హబ్‌లను నిర్మించడంలో వైఫల్యం.. ఉన్నత సామర్థ్యం గల మహిళా శ్రమశక్తిని ఆర్థిక వ్యవస్థకు దూరం చేశాయి.

**రాజకీయ ప్రజాకర్షణ కంటే ఆర్థిక వాస్తవికత ముఖ్యం**

దీర్ఘకాలిక పారిశ్రామిక దార్శనికత కంటే తక్షణ రాజకీయ ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇచ్చిన ఆర్థిక విధానాల ఫలితాలను నేడు ఆంధ్రప్రదేశ్ యువత అనుభవిస్తున్నారు. ఈ పరిస్థితిని మార్చడానికి, రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే వ్యూహాన్ని మార్చాలి. మొదటగా, అమరావతి అభివృద్ధి అనేది కేవలం రాజకీయ ప్రసంగాలకే పరిమితం కాకుండా, అక్కడ వాణిజ్య, ఐటీ జోన్‌ల నిర్మాణాన్ని వేగంగా, నిర్దిష్ట కాలపరిమితిలో పూర్తి చేయాలి. రెండవది, గ్రామీణ శ్రమశక్తిని ఉపయోగించుకోగల స్థానిక ఉత్పాదక పరిశ్రమలను నెలకొల్పడానికి ప్రైవేట్ పెట్టుబడులను రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా ఆకర్షించాల్సి ఉంది. ప్రభుత్వ విధానాలకు, క్షేత్రస్థాయి ఆర్థిక వాస్తవికతకు మధ్య ఉన్న ఈ అంతరాన్ని సరిచేయడంలో పరిపాలన విఫలమైతే, ఆంధ్రప్రదేశ్ తన అత్యంత విలువైన ఆస్తి అయిన "ఉత్సాహవంతులైన, విద్యావంతులైన యువతను" కోల్పోవాల్సి వస్తుంది. ఫలితంగా వారు ఉపాధి కోసం ఇతర రాష్ట్రాలకు వలస వెళ్ళవలసిన లేదా తమ ప్రతిభను వృధా చేసుకోవలసిన పరిస్థితి ఏర్పడుతుంది.

# కూటమి ప్రభుత్వ హామీల అమలులో వైఫల్యంపై వైసీపీ నిరసన

## - "చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు" పేరుతో కరపలో ఆందోళన






**కరప, (రాజధాని వార్తలు):** ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కూటమి ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తోందని ఆరోపిస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం కరపలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. "చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు" అనే నినాదంతో చేపట్టిన ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి, కాకినాడ రూరల్ నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జి కురసాల కన్నబాబు నాయకత్వం వహించారు. కరప మార్కెట్ సెంటర్ నుంచి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వరకు వైసీపీ నాయకులు, కార్యకర్తలు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం విడుదల చేసిన మేనిఫెస్టో కాపీలు, హామీల బాండ్ పేపర్లను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫల మైందని ఆరోపించారు. మోసపూరిత హామీలతో విద్యార్థులు, నిరుద్యోగులు, మహిళలు, రైతులు సహా అన్ని వర్గాల ప్రజలను కూటమి ప్రభుత్వం మోసం చేసిందని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు మరియు వైసీపీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భీమన్న కర్ర కాలువపై అనధికార నిర్మాణాలపై రైతుల ఆందోళన

## - 700 ఎకరాల సాగునీటి సరఫరాకు ముప్పు - చర్యలు తీసుకోవాలని డిమాండ్





**కరప, (రాజధాని వార్తలు):** మండల కేంద్రం కరప గ్రామ పరిధిలోని భీమన్న కర్ర కాలువపై అనధికారికంగా తూములు, కల్వర్టులు నిర్మిస్తున్నారని ఆరోపిస్తూ స్థానిక రైతులు శుక్రవారం ఆందోళన వ్యక్తం చేశారు. పేపకాయలపాలెం చాకిరేవు సమీపంలో జరుగుతున్న నిర్మాణ పనుల వద్దకు చేరుకున్న రైతులు వెంటనే పనులు నిలిపివేయాలని డిమాండ్ చేశారు. రైతుల కథనం ప్రకారం, ఇప్పటికే కాలువపై తూములు ఏర్పాటు చేయగా, వాటికి సుమారు 200 మీటర్ల దూరంలో మరో కల్వర్టు నిర్మాణానికి ఏర్పాట్లు చేస్తున్నారని తెలిపారు. ఈ నిర్మాణాలు పూర్తయితే సుమారు 700 ఎకరాల ఆయకట్టుకు సాగునీటి సరఫరా దెబ్బతినే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా చివరి ప్రాంతాల రైతులకు నీరు అందక తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యే పరిస్థితులు నెలకొంటాయని పేర్కొన్నారు. రామకంచెనగర్ పరిధిలో కాలువపై చెరువులకు నీటి సరఫరా చేయడం వల్ల నీటి ఎద్దడి సమయంలో రైతులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. గత ఏడాది తొలకరి సీజన్‌లో చెరువుల ప్రభావంతో సుమారు 20 ఎకరాల వరి పంట కోత దశకు చేరకముందే నీట మునిగి కుళ్లిపోయిందని రైతులు కరెడ్ల విష్ణు, గొర్రెల శ్రీను తదితరులు ఆరోపించారు. అదేవిధంగా సహపురం, పేపకాయల పాలెం ప్రాంతాల వద్ద కాలువ గట్ల నుంచి మట్టిని తరలించడం వల్ల అవి బలహీన పడిపోయాయని, వరదల సమయంలో పెద్ద ఎత్తున నష్టం సంభవించే ప్రమాదం ఉందని రైతులు పేర్కొన్నారు. పలుమార్లు అధికారులకు, ప్రజాప్రతినిధులకు విన్నవించినప్పటికీ స్పందన లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే క్రాప్ హాలిడే ప్రకటించాల్సిన పరిస్థితి వస్తుందని, వరి సాగు కొనసాగిస్తే నష్టాలే మిగులుతాయని రైతులు హెచ్చరించారు. అనధికార నిర్మాణాలను నిలిపివేసి కాలువను పరిరక్షించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.

# గ్రీన్ బెల్ట్‌ను 50 శాతానికి పెంచేందుకు చర్యలు

## - పర్యావరణ వేడుకల్లో మంత్రి శ్రీనివాస్





**పెద్దాపురం, (రాజధాని వార్తలు):** కూటమి ప్రభుత్వంలో పర్యావరణ పరిరక్షణకు విశేష కృషి చేస్తూ 31 శాతంగా ఉన్న గ్రీన్ బెల్ట్‌ను విజన్ 2047 తో 50 శాతం వరకు పెంచేందుకు చర్యలు చేపడుతున్నట్టు ఆంధ్రప్రదేశ్ ఎంఎస్‌ఎంఈ సెర్ప్, ఎన్‌ఆర్‌ఐ సాధికారిక, సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ వెల్లడించారు. పెద్దాపురం నియోజకవర్గ పరిధిలో ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప ఆధ్వర్యంలో పెద్దాపురం పట్టణంలో శుక్రవారం పర్యావరణ పరిరక్షణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మంత్రి కొండపల్లి శ్రీనివాస్, డిసిసిబి చైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు) తదితరులు విచ్చేసి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా పెద్దాపురం పట్టణంలోని శతాబ్ది మున్సిపల్ పార్కును సందర్శించి పరిశీలించారు. అలాగే ఏడిపి రోడ్‌లోని ఎమ్ ఎస్ ఎంఈ పార్కును ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలుష్య నివారణపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టి పర్యావరణ పరిరక్షణకు పెద్దపీట వేస్తుందన్నారు. దానిలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఐదు కోట్ల మొక్కలను నాటే బృహత్తర కార్యక్రమానికి రాష్ట్ర ఉపముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ శ్రీకారం చుట్టారన్నారు. సామాజిక అడవుల పెంపకం మన నైతిక బాధ్యతగా ప్రతివారు తీసుకోవాలన్నారు. రోడ్లకు ఇరువైపులా, ఖాళీ స్థలాల్లోనూ విరివిగా మొక్కలు నాటాలని ఆయన పిలుపునిచ్చారు. తద్వారా భావితరాలకు పచ్చని పర్యావరణాన్ని కానుకగా అందించాలన్నారు. ఈ సందర్భంగా పెద్దాపురం పట్టణంలో తొలుత సైకిల్ ర్యాలీ ద్వారా పర్యావరణ పరిరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం మొక్కలు నాటి గ్రీన్ బెల్ట్ కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు రాజా సూరిబాబు రాజు, పోలమరశెట్టి సత్తిబాబు, అడబాల కుమార స్వామి, బడుగు శ్రీకాంత్, సరోజ వాసు, బిజెపి, జనసేన నాయకులు, కూటమి కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# టీనేజ్ ప్రెగ్నెన్సీ, మత్తు పదార్థాల నివారణపై అవగాహన




**సామర్లకోట, (రాజధాని వార్తలు):** కిషోరి వికాసం వేసవి కాలం కార్యక్రమాలలో భాగంగా టీనేజ్ ప్రెగ్నెన్సీ, మత్తు పదార్థాల నివారణపై, కౌమార బాలికల ఆరోగ్యం, భద్రత, సమగ్ర అభివృద్ధిని లక్ష్యంగా చేసుకుని అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ సిహెచ్ లక్ష్మి ఆదేశాల మేరకు, చైల్డ్ హెల్ప్ లైన్-1098 జిల్లా ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ బి శ్రీనివాసరావు అధ్యక్షతన సామర్ల కోట మండలం బళ్ళ మార్కెట్ ఏరియాలోని మున్సిపల్ మోడల్ ప్రైమరీ పాఠశాల, జగనన్న కాలనీ అంగన్వాడీ కేంద్రంలో ఈ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఐసిడియస్ సూపర్‌వైజర్లు యన్. ఉమాదేవి, సుల్తాన్ బీబి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సిడిపివో జి ఉష ముఖ్య అతిధిగా విచ్చేసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యుక్త వయస్సు జీవితంలో అత్యంత కీలకమైన దశ అని, ఈ దశలో తీసుకునే నిర్ణయాలు భవిష్యత్తును ప్రభావితం చేస్తాయన్నారు. చిన్న వయస్సులో వివాహాలు, గర్భధారణ వల్ల తల్లి మరియు శిశువు ఆరోగ్యానికి తీవ్రమైన ప్రమాదాలు ఏర్పడతాయని వివరించారు. బాలికలు విద్యను అభ్యసిస్తూ తమ లక్ష్యాల సాధన కోసం కృషి చేయాలని, ఆత్మ విశ్వాసంతో ముందుకు సాగాలని సూచించారు. ప్రభుత్వం బాలికల అభివృద్ధి కోసం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. చైల్డ్ హెల్ప్ లైన్-1098 జిల్లా ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ బి శ్రీనివాసరావు మాట్లాడుతూ, మత్తు పదార్థాల వినియోగం యువత ఆరోగ్యాన్ని, విద్యాభ్యాసాన్ని మరియు భవిష్యత్తును దెబ్బతీస్తుందని అన్నారు. మత్తు పదార్థాల పట్ల ఆసక్తి లేదా స్నేహితుల ఒత్తిడికి లోను కాకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. మంచి స్నేహాలు, ఆరోగ్యకరమైన అలవాట్లు, క్రీడలు మరియు సృజనాత్మక కార్యక్రమాల ద్వారా వ్యక్తిత్వ వికాసం సాధ్యమవుతుందని తెలిపారు. బాలల హక్కుల పరిరక్షణ కోసం పనిచేస్తున్న చైల్డ్ హెల్ప్ లైన్-1098 సేవలను అవసరమైన సందర్భాల్లో వినియోగించుకోవాలని, బాల్య వివాహాలు, బాల కార్మికత్వం, బాలలపై హింస లేదా నిర్లక్ష్యం వంటి ఘటనలు గమనించిన వెంటనే 1098కు సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాలికల సందేహాలకు అధికారులు సమాధానాలు ఇచ్చి, వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇంకా క్రాఫ్ స్వచ్ఛంద సంస్థ సిబ్బంది బి కుమారి, బి లక్ష్మి, అంగన్వాడీ కార్యకర్తలు, టీచర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధిక సంఖ్యలో కిషోరి బాలికలు పాల్గొన్నారు.

# క్రైమ్ ఎస్ఐ గా ఆంజనేయ రాజు


**సామర్లకోట, (రాజధాని వార్తలు):** సామర్లకోట పోలీస్ స్టేషన్ క్రైమ్ ఎస్ఐగా వి.ఆంజనేయ రాజు బాధ్యతలు స్వీకరించారు. స్థానిక ఎస్ఐగా గతంలో చేసిన ఎంవి.కృష్ణారావు పదవీ విరమణ పొందిన విషయం తెలిసిందే. ఆయన స్థానంలో కాకినాడ డిసిఆర్బి నుండి సామర్లకోట క్రైమ్ ఎస్సైగా ఆంజనేయ రాజు భాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా బాధ్యతలు స్వీకరించిన క్రైమ్ ఎస్ఐ ఆంజనేయరాజు క్రైమ్ సీఐ అంకబాబును మర్యాద పూర్వకంగా కలసి పరిచయం చేసుకున్నారు.

# జగనన్న లబ్ధిదారులకు అండగా న్యాయపోరాటం



**సామర్లకోట, (రాజధాని వార్తలు):** జగనన్న లే అవుట్ లబ్ధిదారులకు అండగా ఉండటంతో పాటు, వారి పక్షంగా న్యాయపోరాటం చేస్తామని మాజీ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్, పెద్దాపురం వైసీపీ ఇన్చార్జీ దవులూరి దొరబాబు అన్నారు. రెండో విడత జగనన్న లే అవుట్లో జి.రాగంపేట లబ్ధిదా రులు ఇళ్ళు కట్టుకోనియకుండా ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, కూటమి నాయకులు అభివృద్ధి ముసుగులో ప్రైవేటు వ్యక్తులు లే అవుట్ కోసం కుడా అనుమతి లేకుండా 40 అడుగుల సీసీ రోడ్డు నిర్మించడం దారణమన్నారు. లబ్ధిదారులకు ప్రత్యామ్నాయం చూపకుండా ఓల్డ్ ఏజ్ హోం నిర్మించడం దారుణమన్నారు. దీనిపై దర్మపోరాటం చేస్తామన్నారు. అంతకుముందు ప్రపంచ పర్యావరణ దినోత్సవ పురస్కరించుకుని జగనన్న లే అవుట్‌లో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో నాయకులు దవులూరి సుబ్బారావు, ఊబా జాన్ మోసెస్, నెక్కంటి సాయిప్రసాద్, ఆవాల లక్ష్మీ నారాయణ, బండారు వీరబాబు, గోపు మురళీ, పాగా సురేష్ కుమార్, ఇరుసుమళ్ళ సాయి, బొబ్బరాడ సత్తిబాబు, గవరసాన సూరిబాబు మిరియాల లోవరాజు, కంటే వీర్రాఘవరావు, తలారి దొరబాబు, నిడదవోలు రాంబాబు, విజ్జపు రాజశేఖర్, కరీం జానీ, బొబ్బిలి హరిబాబు, వీరంరెడ్డి నాని, తాటికొండ పెదకాపు, గోలి రామారావు, పల్లా గంగారావు, రంగ్‌నాధ్ శ్రీనివాస్, నల్లల గోవిందు, కరణం బానునాయుడు, సేపేని రూప, మాగాపు గోపి, సేపేని సురేష్, కరణం రాజ్ కుమార్, కొప్పిశెట్టి రాధాకృష్ణ, ఒబిలిశెట్టి పెదకాపు తదితరులు పాల్గొన్నారు.

# అఖిల్ వెడ్డింగ్ యానివర్సరీ.. స్పెషల్ ఫోటోలు హల్‌చల్!



అక్కినేని యువ హీరో అఖిల్ అక్కినేని, జైనాబ్ రావ్‌డ్జీల తొలి పెళ్లి వార్షికోత్సవం నేడు జూన్ 6న జరుపుకుంటున్నారు. గతేడాది అట్టహాసంగా జరిగిన వీరి పెళ్లి ఫోటోలను అన్నపూర్ణ స్టూడియోస్ సోషల్ మీడియాలో షేర్ చేస్తూ శుభాకాంక్షలు తెలిపింది. ఈ అరుదైన ఫోటోలు ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఒకపక్క వైవాహిక జీవితాన్ని ఆస్వాదిస్తూనే, మరోపక్క 'లెనిన్' సినిమాతో బాక్సాఫీస్ వద్ద సందడి చేసేందుకు అఖిల్ సిద్ధమవుతున్నారు. ఆ విశేషాలు ఇప్పుడు చూద్దాం. టాలీవుడ్ మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్‌గా పేరు తెచ్చుకున్న అఖిల్ అక్కినేని, గతేడాది ఓ ఇంటివాడయ్యారు. సరిగ్గా ఏడాది క్రితం అంటే 2025 జూన్ 6న జైనాబ్ రావ్‌డ్జీని ఆయన పెళ్లాడారు. నేటితో వీరి వివాహ బంధానికి ఏడాది పూర్తయిన సందర్భంగా అన్నపూర్ణ స్టూడియోస్ వారు "విషింగ్ అఖిల్ అండ్ జైనాబ్ ఏ హ్యాపీ వెడ్డింగ్ యానివర్సరీ" అంటూ క్యూట్ ఫోటోలను షేర్ చేశారు. ఈ ఫోటోలు చూసిన అక్కినేని ఫ్యాన్స్ ఖుషీ అవుతున్నారు. అఖిల్–జైనాబ్‌ల పెళ్లి గతేడాది జూబ్లీ హిల్స్‌లోని నాగార్జున నివాసంలో అత్యంత వైభవంగా జరిగింది. సినీ, రాజకీయ ప్రముఖులు హాజరైన ఈ వేడుక అప్పట్లో హాట్ టాపిక్‌గా నిలిచింది. ఇక ఇరు కుటుంబ సభ్యులు, సన్నిహితుల సమక్షంలో జరిగిన ఈ గ్రాండ్ వెడ్డింగ్ ఫోటోలు ఇప్పుడు మళ్ళీ నెట్టింట చక్కర్లు కొడుతున్నాయి. అభిమానులు సోషల్ మీడియా వేదికగా ఈ జంటకు పెద్ద ఎత్తున విషెస్ తెలియజేస్తున్నారు. వ్యక్తిగత జీవితంలో సంతోషంగా ఉన్న అఖిల్, వృత్తిపరంగా కూడా దూసుకుపోతున్నారు. ఆయన హీరోగా మురళీ కిశోర్ అబ్బూరు దర్శకత్వంలో 'లెనిన్' అనే పవర్‌ఫుల్ మూవీ రూపొందుతోంది. ఇక ఇందులో అఖిల్ సరసన భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తోంది. ఇప్పటికే ఈ సినిమా షూటింగ్ పూర్తయింది. ఈ నెలాఖరున అంటే జూన్ 26న ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. తమన్ మ్యూజిక్ మ్యాజిక్: 'లెనిన్' సినిమాకు ఎస్.ఎస్.తమన్ సంగీతాన్ని అందిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఈ చిత్రంలోని పాటలకు ఆడియన్స్ నుంచి అదిరిపోయే రెస్పాన్స్ వచ్చింది. ఈ సినిమాను అన్నపూర్ణ స్టూడియోస్ సమర్పణలో నాగార్జున, సూర్యదేవర నాగవంశీ కలిసి నిర్మిస్తున్నారు.


ఇక వెడ్డింగ్ యానివర్సరీ సెలబ్రేషన్స్ ముగియగానే అఖిల్ తన సినిమా ప్రమోషన్లతో బిజీ కానున్నారు. వైవాహిక జీవితంలో మొదటి సంవత్సరాన్ని విజయవంతంగా పూర్తి చేసుకున్న అఖిల్–జైనాబ్ దంపతులకు మనమూ శుభాకాంక్షలు తెలుపుదాం. పెళ్లి తర్వాత వస్తున్న అఖిల్ మొదటి సినిమా 'లెనిన్' బాక్సాఫీస్ వద్ద ఘనవిజయం సాధించాలని, అక్కినేని అభిమానులకు మంచి ట్రీట్ ఇవ్వాలని కోరుకుందాం. జూన్ 26న థియేటర్లలో ఈ సినిమా ఎలాంటి మ్యాజిక్ చేస్తుందో చూడాలి.

# గ్లామర్ రోల్స్.. అసలు జాన్వీ ఒపీనియన్ ఏంటి?



బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ టాలీవుడ్‌లో వరుస అవకాశాలు అందుకుంటున్నప్పటికీ, ఆమె చేస్తున్న పాత్రలపై సోషల్ మీడియాలో ఆసక్తికర చర్చ సాగుతోంది. స్టార్ హీరోల సరసన నటిస్తున్నా, తన టాలెంట్‌ను ప్రూవ్ చేసుకునే రేంజ్‌లో రోల్స్ మాత్రం రావడం లేదని కొందరు సినీ అభిమానులు అభిప్రాయపడు తున్నారు. రీసెంట్‌గా రిలీజైన పెద్ది చిత్రంలో జాన్వీ పోషించిన అచ్చియమ్మ పాత్రపై మిక్స్ డ్ రెస్పాన్స్ వస్తోంది. నిజానికి రామ్‌చరణ్‌తో ఆమె జోడీపై భారీ అంచనాలు నెలకొన్నాయి. దర్శకుడు స్ట్రాంగ్ రోల్ ఇచ్చి ఉంటారని అభిమానులు భావించారు. అయితే సినిమా విడుదలైన తర్వాత, జాన్వీ పాత్రకు కథలో పెద్దగా ప్రాధాన్యం లేదనే అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. ముఖ్యంగా ఆమెను ఎక్కువగా గ్లామర్ యాంగిల్‌లోనే చూపించారని సోషల్ మీడియాలో పలువురు కామెంట్లు చేస్తున్నారు. ఇది మొదటిసారి కాదని నెటిజన్లు గుర్తు చేస్తున్నారు. టాలీవుడ్‌లో ఆమె తొలి చిత్రం దేవరలోనూ జాన్వీ పాత్ర లిమిటెడ్‌గా ఉందని అప్పట్లో విమర్శలు వచ్చాయి. తంగం పాత్రలో కనిపించిన ఆమెకు కథలో చెప్పుకోదగ్గ స్కోప్ లేకపోవడం, కొన్ని సీన్స్, పాటలకు మాత్రమే పరిమితం కావడం అప్పట్లోనూ చర్చనీయాంశమైంది. దీంతో తెలుగులో ఇప్పటివరకు చేసిన రెండు సినిమాల్లోనూ యాక్టింగ్‌కు అవకాశమున్న పాత్రలు దక్కలేదనే అభిప్రాయం ఫ్యాన్స్‌లో వ్యక్తమవుతోంది. స్ట్రాంగ్ రోల్స్ దక్కితే ఆమెలోని అసలు టాలెంట్ బయటపడుతుందనే భావన వినిపిస్తోంది. అదే సమయంలో జాన్వీ కపూర్ కు సంబంధించిన ఓ పాత వీడియో సోషల్ మీడియాలో ఫుల్‌గా వైరల్ అవుతోంది. ఆ వీడియోలో స్క్రీన్ పై తనను ఎలా ప్రెజెంట్ చేయాలనేది దర్శకుడు, సినిమాటోగ్రాఫర్ దే నిర్ణయమని ఆమె చెప్పినట్లు కనిపిస్తోంది. "డైరెక్టర్ లేదా డీవోపీ కెమెరాను ఎలా ఉపయోగించాలనుకుంటారనేది వారిదే ప్లాన్. ఒక రోల్‌లో ఎలా చూపించాలనేది కూడా వారి నిర్ణయమే" అనే ఆమె చెప్పినట్టు వీడియోలో వినిపిస్తోంది. అలాగే తనపై ఇప్పటికే గ్లామర్ డాల్ తరహా ఇమేజ్ ఏర్పడిందని, అందువల్ల చాలామంది మేకర్స్ కూడా అదే యాంగిల్‌లో తనను చూపించాలని భావిస్తారని జాన్వీ పేర్కొన్నట్లు ఆ వీడియోలో ఉంది. అయితే ఒక నటిగా ప్రతి విషయంపై తాను నిర్ణయం తీసుకునే స్థితిలో ఉండనని, క్యారెక్టరైజేషన్‌లో మేకర్స్ ఆలోచనే మెయిన్‌గా వర్క్ చేస్తుందంటూ ఆమె చేసిన కామెంట్స్ మళ్లీ చర్చకు దారి తీశాయి.

# మృణాల్.. ప్లాన్ మార్చాల్సిందేనా?



టీవీ యాక్ట్రెస్‌గా కెరీర్ ప్రారంభించి, ప్రస్తుతం బాలీవుడ్ తోపాటు టాలీవుడ్‌లోనూ స్టార్ హీరోయిన్‌గా గుర్తింపు పొందిన మృణాల్ ఠాకూర్ ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారారు. అందానికి, అభినయానికి ఈక్వెల్ ఇంపార్టెన్స్ ఇస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్న ఆమె.. ఇప్పుడు సినిమాల సెలెక్షన్ విషయంలో మరింత జాగ్రత్తగా వ్యవహరించాల్సిన అవసరం ఉందనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. అయితే మృణాల్ 2014లో మరాఠీ చిత్రం విట్టి దండుతో సినీ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టారు. అనంతరం 2018లో విడుదలైన లవ్ సోనియా చిత్రంలో ప్రధాన పాత్ర పోషించి విమర్శకుల ప్రశంసలు అందుకున్నారు. ఆ తర్వాత సూపర్ 30, బాట్లా హౌస్, తూఫాన్, జెర్సీ, ధమాకా, పిప్పా వంటి చిత్రాలతో బాలీవుడ్‌లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారు. కానీ మృణాల్‌కు అసలైన స్టార్ డమ్ ను తీసుకొచ్చింది టాలీవుడ్ నే అని చెప్పాలి. 2022లో విడుదలైన సీతారామంలో సీతామహాలక్ష్మి పాత్రలో ఆమె యాక్టింగ్ ప్రేక్షకుల హృదయాలను గెలుచుకుంది. ఆ చిత్రం భారీ విజయాన్ని సాధించడంతో తెలుగు ప్రేక్షకులకు మృణాల్ ఎంతో దగ్గరయ్యారు. అనంతరం నాని హీరోగా వచ్చిన హాయ్ నాన్నలో కూడా తన పాత్రలో మెప్పించి మరో విజయాన్ని తన ఖాతాలో వేసుకున్నారు. ఆ రెండు చిత్రాల విజయాలతో మృణాల్ పై ప్రేక్షకుల్లో మంచి అంచనాలు ఏర్పడ్డాయి.

కథకు ప్రాధాన్యం ఉన్న సినిమాలు చేస్తారనే అభిప్రాయం కూడా బలపడింది. అయితే ఆ తర్వాత వచ్చిన కొన్ని ప్రాజెక్టులు మాత్రం ఆ స్థాయి ప్రభావం చూపలేక పోయాయి. ముఖ్యంగా ఫ్యామిలీ స్టార్ సహా పలు సినిమాలు ఆశించిన ఫలితాలను అందుకోలేకపోయింది. అయినప్పటికీ మృణాల్‌కు అవకాశాలు మాత్రం తగ్గలేదు. ఇటీవల వరుణ్ ధావన్, పూజా హెగ్డేతో కలిసి నటించిన హై జవానీతో ఇష్క్ హోనా హై విడుదలైంది.

# నైజాంలో తొలి రెండు రోజులు.. 'పెద్ది' సంగతేంటి?



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా, ఉప్పెన ఫేమ్ బుచ్చిబాబు సనా దర్శకత్వంలో తెరకెక్కిన పెద్ది మూవీ బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లతో దూసుకెళ్తోంది. విలేజ్ స్పోర్ట్స్ బ్యాక్ డ్రాప్‌లో రూపొందిన ఆ చిత్రం విడుదలైన తొలి రెండు రోజుల్లోనే నైజాం ప్రాంతంలో అదిరిపోయే కలెక్షన్లు సాధించింది. ముఖ్యంగా మాస్ ప్రేక్షకుల నుంచి వస్తున్న రెస్పాన్స్‌తో సినిమా కలెక్షన్లు సాలిడ్‌గా కొనసాగుతున్నాయి. జూన్ 4వ తేదీన ప్రేక్షకుల ముందుకు వచ్చిన పెద్దిపై విడుదలకు ముందే భారీ అంచనాలు నెలకొన్నాయి. ఆ అంచనాలకు తగ్గట్టుగానే తొలి రోజు స్ట్రాంగ్ ఓపెనింగ్స్ సాధించిన ఆ మూవీ.. రెండో రోజు కూడా మంచి వసూళ్లను సొంతం చేసుకుంది. ట్రేడ్ పండితుల సమాచారం ప్రకారం.. నైజాం ప్రాంతంలో తొలి రోజు రూ.18.32 కోట్ల షేర్ సాధించిన ఆ సినిమా, రెండో రోజు కూడా సాలిడ్ వసూళ్లు రాబట్టింది. దీంతో రెండు రోజుల ముగిసేసరికి పెద్ది నైజాం షేర్ సుమారు రూ.26 కోట్ల మార్క్‌ను అందుకుంది.

ఆ వసూళ్లతో మహేష్ బాబు నటించిన గుంటూరు కారం సినిమా రెండు రోజుల షేర్ రికార్డును అధిగమించినట్లు తెలుస్తోంది. గుంటూరు కారం నైజాంలో తొలి రెండు రోజుల్లో సాధించిన రూ.25 కోట్లు షేర్ కంటే పెద్ది మెరుగైన వసూళు నమోదు చేయడం విశేషం. అయితే నైజాం ప్రాంతంలో తొలి రెండు రోజుల అత్యధిక షేర్ సాధించిన సినిమాల జాబితాలో పెద్ది ఇంకా టాప్ ప్లేసె స్‌లో లేకపోయినా, మంచి స్థానం సంపాదించింది. ప్రస్తుతం ఆ లిస్ట్‌లో ఆర్ఆర్ఆర్, పుష్ప 2, సలార్, కల్కి 2898 ఏడీ, దేవర, ఓజీ వంటి భారీ చిత్రాలు ముందంజలో ఉన్నాయి. వాటి తర్వాత స్థానాల్లో నిలిచిన చిత్రాల్లో పెద్ది కూడా ఒకటిగా నిలవడం చిత్ర యూనిట్‌కు ఊరటనిచ్చే అంశంగా చెప్పొచ్చు. మరోవైపు పెద్ది సినిమాకు కోస్తాంధ్ర బ్యాక్ డ్రాప్‌లో సాగిన స్టోరీ, విలేజ్ ఎన్విరాన్మెంట్, స్పోర్ట్స్ ఎలిమెంట్స్ ప్రధాన ఆకర్షణలుగా నిలిచాయి. ముఖ్యంగా రామ్ చరణ్ పాత్ర ప్రేక్షకులు బాగా యాక్సెప్ట్ చేశారని చెప్పాలి. మాస్ ఎలిమెంట్స్ తో పాటు ఎమోషన్స్ కూడా సినిమాకు ప్లస్ అయ్యాయి. పెద్దిలో బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ హీరోయిన్ గా నటించగా, కన్నడ స్టార్ శివరాజ్ కుమార్ కీలక పాత్ర పోషించారు. జగపతి బాబు, దివ్యేందు శర్మ, ఉపేంద్ర లిమాయే, కృతి శెట్టి, జాన్ విజయ్, చమ్మక్ చంద్ర తదితరులు ఇతర ముఖ్య పాత్రల్లో కనిపించారు. సంగీత దిగ్గజం ఏఆర్ రెహమాన్ అందించిన సంగీతం, ఆర్. రత్నవేలు సినిమాటోగ్రఫీ మూవీకి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. వీకెండ్ హాలీడేస్ కూడా కలిసి వస్తుండటంతో పెద్ది వసూళ్లు మరింత పెరిగే అవకాశం ఉం దని చెప్పాలి. ఇప్పటికే నైజాంలో మంచి ఓపెనింగ్స్ అందు కున్న ఆ చిత్రం.. ఫుల్ రన్‌లో ఎలాంటి వసూళ్లు సాధిస్తుంద నేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ప్రస్తుతానికి మాత్రం పెద్ది తన బాక్సాఫీ స్ జర్నీ స్ట్రాంగ్‌గా కొనసాగిస్తున్నట్లు అర్థమవుతోంది.

# కరపలో కోలాటానికి విశేష ఆదరణ

## - కరప 'సీతారామ నాట్యమండలి' కోలాటం ప్రదర్శన




**కరప, (రాజధాని వార్తలు):** కాకినాడ రూరల్ కరప మండలంలోని నిలయ తోట రామాలయం ఆవరణలో చాగల రోహిణి కుమార్ సమాజం ఆధ్వర్యంలో 'సీతారామ నాట్యమండలి'గా కోలాట నృత్య ప్రదర్శనకు శ్రీకారం చుట్టారు. ప్రాచీన హిందూ సంప్రదాయ నృత్యరూపమైన కోలాటాన్ని ప్రజల మదిలో నిలిపేందుకు విశేషంగా కృషి చేస్తున్నారు. ఈ సందర్భంగా సోమవారం, స్థానిక దుర్గామాత ఆలయంలో గజ్జల పూజ నిర్వహించిన అనంతరం నక్షత్ర లేఅవుట్ గ్రౌండ్లో కోలాట ప్రదర్శన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్దఎత్తున ప్రజలు హాజరై యువత ప్రదర్శనకు బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా గురువు రోహిణి కుమార్ మాట్లాడుతూ తిరుమల తిరుపతి దేవస్థానం (టిటిడి) ఆధ్వర్యంలో హిందూ సంప్రదాయాల పరిరక్షణకు అనేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వాటిలో భాగంగా కర్ణాటక వాగ్గేయ కారుడు శ్రీ పురందరదాసు కీర్తనల ప్రచారానికి 'దాస సాహిత్య కార్యక్రమం కొనసాగుతోందన్నారు. పగడాల ఆనంద తీర్థాచార్యుల మార్గదర్శకత్వంలో యువతలో ఆధ్యాత్మికత పెంపొందుతోందని అభి ప్రాయపడ్డారు. గత 25 సంవత్సరంలలో ఉభయ గోదావరి జిల్లాల్లో 655కు పైగా కోలాట సమాజాల ఏర్పాటులో 20 మందికి పైగా గురువులను సమన్వయపర్చిన పగడాల ఆనంద తీర్థాచార్యుల కృషి ప్రశంసనీయం అని ఆయన తెలిపారు. ఈ క్రమంలో గురువులు జి.దుర్గాప్రసాద్, ఎస్.శేఖర్ పర్యవేక్షణలో 655వ కోలాట సమాజంగా 'సీతారామ నాట్య మండలి' ఏర్పాటు చేశారు.

యువత ప్రతి రోజు సాయంత్రం 7 గంటల నుంచి 10 గంటల వరకు 100 రోజుల పాటు శిక్షణ పొందారు. వారి శ్రమ ఫలితంగా ప్రదర్శించిన కోలాటం ప్రేక్షకు లను విశేషంగా ఆకట్టుకుంది. కార్యక్రమంలో పాల్గొన్న యువతకు పెద్దలు ఆశీస్సులు అందజేశారు.

# రెవెన్యూ ఉద్యోగి మృతికి ఉద్యోగ సంఘాల నిరసన

**పెద్దాపురం, (రాజధాని వార్తలు):** పెద్దాపురం నియోజవర్గ స్థాయిలో స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద స్వర్ణ వార్డు, స్వర్ణ గ్రామ సచివాలయ ఉద్యోగులు ఇటీవల కర్నూలు జిల్లాలో అధికారులు ఒత్తిడి వల్ల గ్రామ రెవెన్యూ అధికారి మహమ్మద్ హుస్సేన్ ఆత్మ హత్య చేసుకున్న సంఘటనకు సంఘీభావంగా డా.అంబేద్కర్ విగ్రహం వద్ద మానవహారంగా ఏర్పడి నిరసన తెలిపారు. అనంతరం అక్కడి నుండి ఆర్డిఓ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో ఉన్న పరి పాలన అధికారి మాధవరావుకు వినతిపత్రం అందజేసారు. ఈ సందర్భంగా సంఘాల నాయకులు కింద స్థాయిలో ఉద్యోగులపై జరుగుతున్న పనిఒత్తిడి గురించి వివరించి, ఈ విషయంపై అధికారుల దృష్టికి తీసుకుని వెళ్ళమని కోరారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగ సంఘాల నాయకులు శ్రీనివాసు, వీరమల్ల లోవరాజు, డివిడి



ప్రసాద్, విజయ్ కుమార్ కిరణ్, వెంకటేశ్వరరావు, ఖాదర్ వల్లి, మేడిశెట్టి వెంకటరమణ, మహమ్మద్ ఆలీ బెగ్, వాసు, స్వప్న, అధిక సంఖ్యలో ఉద్యోగులు హాజరయ్యారు.

# రోడ్డు ప్రమాదంలో భార్యభర్తలు దుర్మరణం

## - పెళ్లి చూపులకు వెళ్లి వస్తుండగా ప్రమాదం




**సామర్లకోట, (రాజధాని వార్తలు):** గొల్లప్రోలు మండలం చేబ్రోలు సమీపంలో ఆదివారం మధ్యాహ్నం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో సామర్లకోట పట్టణంలోని అప్పయ్య చెరువు ప్రాంతానికి చెందిన దంపతులు మృతి చెందారు. మృతులను జి రెడ్డి వెంకట సూర్యనారాయణ (45), జి రెడ్డి అరుణకుమారి (40) గా పోలీసులు గుర్తించారు. సూర్యనారాయణ దంపతులు తమ సోదరుని కుమార్తె పెళ్లి చూపులకు గొల్లప్రోలు సమీప లోవ కొత్తూరు వద్ద తాళ్లూరు గ్రామానికి వెళ్లి తిరిగి వస్తుండగా ఈ దుర్ఘటన చోటు చేసుకుంది. మిగిలిన బంధువులు కారులో వస్తుండగా, భార్యాభర్తలు మోటార్ సైకిల్‌పై సామర్లకోటకు తిరుగు ప్రయాణం అయ్యారు. కారులో బంధువులు మార్గమధ్యలో భోజనానికి ఆగగా, దంపతులు ఇద్దరు మోటార్ సైకిల్‌పై సామర్లకోట బయలుదేరారు. మృతులకు ఒక కుమార్తె ఉండగా ఆమె రాజమండ్రిలోని ఒక కళాశాలలో మెడిసిన్ సంభంధిత విద్య అభ్యసి స్తోంది. గొల్లప్రోలు మండలం దుర్గాడ రోడ్డు జంక్షన్ సత్తెమ్మ తల్లి గుడి సమీపాన ఆదివారం మధ్యాహ్నం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో లారీ అతివేగంగా మోటార్ సైకిల్ ఢీకొట్టడంతో భార్యాభర్తలు మృతి చెందారు.

అతివేగంగా వచ్చిన టిప్పర్ లారీ ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. ప్రమాదంలో దంపతులు మృతి చెందడంతో సామర్లకోట అప్పయ్య చెరువు ప్రాంతంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. భోజనానికి ఆగిన ప్రాణాలు నిలిచేవని మృతుల కుటుంబ సభ్యులు, బంధువులు శోక సంద్రంలో మునిగిపోయారు.

# ప్రజలకు సేవ చెయ్యడం సీఎం చంద్రబాబు లక్ష్యం

## - నెల్లూరు అభివృద్ధి వేమిరెడ్డితోనే సాధ్యం

## - బాషా యూత్ ఫౌండేషన్ చైర్మెన్ వనమాల జనార్ధన్ రావు

**విడవలూరు, (రాజధాని వార్తలు):** ఎన్టీఆర్‌తో మొదలు అయిన సైకిల్ టీడీపీలో ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకొని ప్రజలకు సేవలను సీఎం చంద్రబాబు సైకిల్‌తోనే ఏపీ ప్రజలకు అనేక సేవలు అందిస్తున్నారని, అదేవిధంగా కోవూరు నియోజకవర్గంని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఎంపీ ప్రభాకర్ రెడ్డిలు కూడా సైకిల్‌ను ఎక్కి ప్రజాక్షేత్రములో పోవడం పట్ల ఎంతో హర్షనీయమైన చర్య అని బాషా యూత్ ఫౌండేషన్ చైర్మెన్ వనమాల జనార్ధన్ రావు అన్నారు. వేమిరెడ్డి పుణ్యదంపతులు దాత్రుత్వములో ఇటీవల విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేసి మానవత్వం చాటుకొన్నారు. ఇలా వేమిరెడ్డి దంపతులు వారు చేస్తున్న సేవలు ఎనలేనిదని అన్నారు. ప్రభుత్వంలో ప్రజాప్రతినిధులగా ఉంటూ కూడా సొంత డబ్బుతో అనేక సేవలు చెయ్యడం ప్రజలు చేసుకొన్న అదృష్టం అని వనమాల అన్నారు. పార్టీలకు, కులాలకు అతీతంగా సేవలు





చెయ్యడమే విపిఆర్ లక్ష్యం అని అన్నారు.

# మహిళల గురించి మాట్లాడే నైతిక హక్కు జగన్‌కు లేదు : సానా సతీష్

**విజయవాడ, (రాజధాని వార్తలు):** సొంత తల్లి, చెల్లికి వెన్నుపోటు పొడిచిన వ్యక్తి మహిళల గౌరవం గురించి మాట్లాడటం అత్యంత హాస్యాస్పదమని, ఆయనకు ఆ నైతిక హక్కు లేదని టీడీపీ రాజ్య సభ అభ్యర్థి సానా సతీష్ తీవ్రంగా విమర్శించారు. మంగళవారం విడుదల చేసిన వీడియో ప్రకటనలో ఆయన వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి తీరుపై మండిపడ్డారు. వైసీపీ ప్రభుత్వం ఐదేళ్ల కాలంలో 11 మందికి రాజ్యసభ సభ్యత్వాలు ఇచ్చినా, కనీసం ఒక్క మహిళకైనా అవకాశం ఇవ్వలేదని గుర్తు చేశారు. మహిళల పట్ల నిజమైన గౌరవం ఉంటే అప్పుడే చూపించాల్సిందని అన్నారు. పదవులు పంచేటప్పుడు మహిళలను పట్టించుకోని జగన్, ఇప్పుడు రాజకీయ లబ్ధి కోసం మహిళల గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందని వ్యాఖ్యానించారు. "అప్పుడు మహిళలు గుర్తుకు రాని జగన్‌కు, ఇప్పుడు మహిళా సాధికారత గురించి మాట్లాడే నైతికత ఎక్కడిది?" అని ప్రశ్నించారు. రాబోయే ఎన్నికల్లో మహిళలకు 33 శాతం సీట్లు కేటాయిస్తామని మహానాడు వేదికగా తెలుగుదేశం పార్టీ ప్రకటించినప్పటి నుంచి జగన్ దిక్కుతోచని స్థితిలో ఉన్నారని సతీష్ పేర్కొన్నారు. మహిళా ఓటు బ్యాంకును ఆకట్టుకునేందుకు అబద్ధపు ప్రచారాలకు తెరలేపారని ఆరోపించారు. సొంత తల్లిని విశాఖలో రాజకీయంగా ఓడించడం, చెల్లిని రాజీనామా చేయించడం వంటి ఘటనలను ప్రజలు గమనిస్తున్నారన్నారు. కుటుంబ సభ్యులకే గౌరవం ఇవ్వలేని వ్యక్తి రాష్ట్ర మహిళల గురించి మాట్లాడటం ప్రజలను మభ్యపెట్టడమేనని విమర్శించారు. మహిళల సాధికారత, భద్రత, ఆర్థిక అభివృద్ధికి తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ కట్టుబడి ఉంటుం



దని సానా సతీష్ స్పష్టం చేశారు.



# నేడు ఢిల్లీకి ముఖ్యమంత్రి చంద్రబాబు

## - 10, 11 తేదీల్లో ఢిల్లీలోనే ఉండనున్న ముఖ్యమంత్రి

## - ఎన్డీఎ, నీతి ఆయోగ్ సమావేశాల్లో పాల్గొననున్న సీఎం

**అమరావతి, (రాజధాని వార్తలు):** ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు రెండు రోజుల పర్యటనుకు ఢిల్లీ వెళుతున్నారు. జూన్ 10, 11వ తేదీల్లో సీఎం ఢిల్లీలో ఉండనున్నారు. 10వ తేదీ బుధవారం ఉదయం 11.30 గంటలకు గన్నవరం ఎయిర్‌పోర్ట్ నుంచి ఢిల్లీ బయలుదేరి వెళతారు. ఢిల్లీలోని భారత్ మండపంలో జరిగే ఎన్డీఏ భాగస్వామ్య పక్షాల సమావేశానికి సీఎం చంద్రబాబు హాజరవుతారు. మధ్యాహ్నం 3.00 గంటల నుంచి రాత్రి 9.00 గంటల వరకు జరిగే ఈ సమావేశంలో సీఎం చంద్రబాబు పాల్గొంటారు. 11వ తేదీ గురువారం రాష్ట్రపతి భవన్‌లో నిర్వహించే నీతి ఆయోగ్ 11వ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశంలో ముఖ్యమంత్రి పాల్గొంటారు. ఉదయం 9.15 గంటల నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు సీఎం కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం ఢిల్లీ నుంచి బయలుదేరి రాత్రి 9.00 గంటలకు అమరావతి చేరుకుంటారు.

# కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖ "మీడియా ప్రచార" కార్యక్రమంలో భాగంగా విశాఖపట్నంలో డీజీఎఫ్‌టీ ప్రాంతీయ పర్యటన

**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** కొత్తగా ప్రారంభించిన ఎగుమతి ప్రోత్సాహక మిషన్‌పై దృష్టి సారించి, విశాఖపట్నంలోని జాయింట్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ (డీజీఎఫ్‌టీ) కార్యాలయం ఆధ్వర్యంలో ఈరోజు విశాఖపట్నంలోని నోవోటెల్ హోటల్ లో "ఎగుమతిదారుల అవగాహన సదస్సు" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కేంద్ర విదేశీ వాణిజ్య డైరెక్టర్ జనరల్ (డీజీఎఫ్‌టీ) లవ్ అగర్వాల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సదస్సులో ఎగుమతిదారులు, సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల ప్రతినిధులు, పారిశ్రామిక సంఘాలు, ఈసీజీసీ ప్రతినిధులు పాల్గొన్నారు. భారతదేశ ఎగుమతుల వ్యవస్థను బలోపేతం చేయడం, అంతర్జాతీయ వాణిజ్య సౌలభ్యం కోసం ప్రభుత్వం చేపడుతున్న వివిధ పథకాలపై అవగాహన పెంచడంపై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చించారు. ఈ అవగాహన కార్యక్రమంలో డీజీఎఫ్‌టీ, ఈసీజీసీ, ఎమ్ఎస్ఎమ్ఈ కార్యాలయాల నిపుణులు పలు సాంకేతిక అంశాలపై వివరణాత్మక ప్రసంగాలు చేశారు. ప్రపంచ మార్కెట్లలో భారతీయ ఉత్పత్తుల భాగస్వామ్యాన్ని పెంచడానికి డీజీఎఫ్‌టీ పథకాలను ఎలా సమర్థవంతంగా ఉపయోగించుకోవాలో వారు వివరించారు. అనంతరం, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన సముద్ర మత్స్య సంపద, ఇంజనీరింగ్, మెడ్‌టెక్ ఎగుమతుల రంగాలకు చెందిన పారిశ్రామిక ప్రముఖులు తమ అనుభవాలను సదస్సులో పంచుకున్నారు. ముఖ్య అతిథి డీజీఎఫ్‌టీ లవ్ అగర్వాల్ సదస్సును ఉద్దేశించి ప్రసంగిస్తూ.. ఎగుమతుల ప్రోత్సాహక మిషన్ కింద ప్రభుత్వం తీసుకున్న విధానపరమైన ప్రాధాన్యతలను వివరించారు. ముఖ్యంగా, మార్చి 1, 2026 నుంచి మే 31, 2026 వరకు నిర్వహించిన ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా.. విశాఖపట్నం ప్రాంతీయ అథారిటీ ద్వారా పరిష్కరించిన ఎగుమతి బాధ్యత విముక్తి ధృవీకరణ పత్రం (ఈఓడీసీ) కేసుల పురోగతిని ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఇలాంటి కేసులను వేగంగా పరిష్కరించడం వల్ల ఎగుమతిదారులు తమ బ్యాంక్ గ్యారంటీలను క్లియర్ చేసుకోవడానికి వీలైందని, తద్వారా వారి నగదు ప్రవాహం పెరిగిందని తెలిపారు. దీనివల్ల ఆంధ్రప్రదేశ్ నుంచి మాత్రమే ఎగుమతిదారులకు దాదాపు రూ.419 కోట్ల మేర లభ్యత పెరిగిందని ఆయన పేర్కొన్నారు. అలాగే, కొత్తగా ప్రారంభించిన ఎగుమతుల ప్రోత్సాహక మిషన్




కింద లభించే అవకాశాలను చురుగ్గా ఉపయోగించుకోవాలని ఎమ్ఎస్ఎమ్ఈ యూనిట్లను ఆయన ప్రోత్సహించారు. ఈ మిషన్ ప్రధానంగా రెండు ముఖ్యమైన అంశాలపై పనిచేస్తుందని వివరించారు. మొదటిది, వాణిజ్య ఆర్థిక సహాయం అందించే 'నిర్యత్ ప్రోత్సాహన్' కాగా, రెండవది అంతర్జాతీయ మార్కెట్లలో ఎదురయ్యే అడ్డంకులను అధిగమించడానికి తోడ్పడే 'నిర్యత్ దిశ'. దీనితో పాటు, జూన్ 1, 2026 న ప్రారంభమైన 'ఎగుమతి కేంద్రాలుగా జిల్లాలు' డ్రైవ్ గురించి కూడా సదస్సులో ప్రముఖంగా ప్రస్తావించారు. ఇది ప్రతి జిల్లా నుంచి నిర్దేశిత ఉత్పత్తుల ఎగుమతులను పెంచడం, వాటిని ఎగుమతి కేంద్రాలుగా మార్చడం లక్ష్యంగా పెట్టుకున్న 90 రోజుల జాతీయ ప్రచార కార్యక్రమం. ఆంధ్రప్రదేశ్ నుండి అనంతపురం, చిత్తూరు, తూర్పుగోదావరి, గుంటూరు, కృష్ణా, విశాఖపట్నం జిల్లాలను ప్రాధాన్యత కలిగిన జిల్లాలుగా ఎంపిక చేశారు. ఈ చొరవ ద్వారా గుర్తించిన జిల్లా ఉత్పత్తులకు అంతర్జాతీయ మార్కెట్ అనుసంధానాన్ని బలోపేతం చేయడం, స్థానిక ప్రత్యేక ఉత్పత్తుల గుర్తింపును పెంచడం ద్వారా క్షేత్రస్థాయి ఉత్పత్తిదారులకు, ఎమ్ఎస్ఎమ్ఈలకు కొత్త మార్కెట్ అవకాశాలు లభిస్తాయి. సదస్సులో భాగంగా జరిగిన పరస్పర చర్చా కార్యక్రమంలో ఎగుమతిదారులు, అధికారులు.. ఎగుమతి రంగంలో ఎదురవుతున్న సవాళ్లు, ఆలోచనలను పంచుకున్నారు. ఎగుమతిదారులకు నిరంతరం మద్దతు ఇవ్వడానికి, ఎమ్ఎస్ఎమ్ఈల భాగస్వామ్యాన్ని పటిష్టం చేయడానికి, భారతదేశాన్ని అంతర్జాతీయ తయారీ, ఎగుమతుల కేంద్రంగా మార్చాలనే విజన్‌ను ముందుకు తీసుకెళ్లడానికి డీజీఎఫ్‌టీ కట్టుబడి ఉందనే బలమైన నమ్మకంతో ఈ కార్యక్రమం ముగిసింది.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం - పారదర్శక పరిపాలనే మా లక్ష్యం

## - సాంకేతిక సంస్కరణలతో దేశానికే ఆదర్శంగా ఆంధ్రప్రదేశ్ సివిల్ సప్లైస్ శాఖ : రాష్ట్ర ఆహార & పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్

**అమరావతి, (రాజధాని వార్తలు):** రాష్ట్రంలో రైతు సంక్షేమాన్ని కేంద్ర బిందువుగా తీసుకుని, పారదర్శకత, సాంకేతికత, వేగవంతమైన సేవల సమన్వయంతో సివిల్ సప్లైస్ శాఖ గత రెండు సంవత్సరాల్లో చారిత్రాత్మక సంస్కరణలను అమలు చేసి దేశవ్యాప్తంగా ఆదర్శంగా నిలిచిందని రాష్ట్ర ఆహార & పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. రైతు ఎక్కడా ఇబ్బందులు పడకుండా, ధాన్యం కొనుగోళ్లలో సంపూర్ణ పారదర్శకత, తక్షణ చెల్లింపులు, మధ్యవర్తుల నిర్మూలన, వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. సోమవారం రాష్ట్ర సచివాలయం ప్రచార విభాగంలో ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నాయకత్వంలో, ఉప ముఖ్యమంత్రి మార్గదర్శకత్వంలో, ప్రజాప్రతినిధులు, జిల్లా యంత్రాంగం, కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు, సివిల్ సప్లైస్ కార్పొరేషన్ అధికారులు, రైతు సహాయక కేంద్రాల సిబ్బంది, వ్యవసాయ శాఖ, పౌర సరఫరాల శాఖ మరియు అనుబంధ శాఖల సమన్వయంతో ఈ విజయాలు సాధ్యమయ్యాయని తెలిపారు.

**రైతుకు ప్రథమ ప్రాధాన్యత...**

రైతు కష్టపడి పండించిన ప్రతి గింజకు గౌరవం దక్కేలా, ధాన్యం విక్రయంలో ఎటువంటి అవాంతరాలు లేకుండా ప్రభుత్వం సమగ్ర చర్యలు చేపట్టిందన్నారు. రైతు సంక్షేమాన్ని కేంద్రబిందువుగా తీసుకుని, పారదర్శకత, వేగవంతమైన చెల్లింపులు, సాంకేతిక ఆధారిత సేవలతో దేశంలోనే ఆదర్శవంతమైన ధాన్యం కొనుగోలు విధానాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ ఖరీఫ్, రబీ సీజన్లలో కలిపి రాష్ట్రవ్యాప్తంగా 17.97 లక్షల మంది రైతుల నుండి 1.29 కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించడం జరిగిందని తెలిపారు. గత రెండు సంవత్సరాల్లో సుమారు రూ.30,361 కోట్ల విలువైన ధాన్యం కొనుగోళ్లు నిర్వహించి, రైతులకు సకాలంలో చెల్లింపులు చేయడం జరిగిందన్నారు. రైతులకు చెల్లింపుల విషయంలో అత్యంత వేగవంతమైన విధానాన్ని అమలు చేస్తూ, 90 శాతం చెల్లింపులు 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లో జమ చేయగా, మిగిలిన చెల్లింపులు కూడా 48 గంటలు దాటకుండా పూర్తిచేసినట్లు పేర్కొన్నారు. రైతులు ఎక్కడా ఇబ్బందులు పడకుండా, చెల్లింపుల్లో జాప్యం లేకుండా, పూర్తి పారదర్శకతతో ప్రభుత్వం పనిచేస్తోందని ఆయన స్పష్టం చేశారు.

**సాంకేతిక సంస్కరణలు -- దేశంలోనే తొలిసారి వాట్సాప్ ద్వారా ధాన్యం విక్రయం:**

రైతులకు మరింత సులభమైన, పారదర్శకమైన సేవలు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం సాంకేతికతను సమర్థవంతంగా వినియోగిస్తూ దేశంలోనే తొలిసారిగా వాట్సాప్ ఆధారిత ధాన్యం నమోదు మరియు విక్రయ విధానాన్ని అమలు చేసినట్లు తెలిపారు. ఈ వినూత్న వ్యవస్థ ద్వారా రైతులు ఎటువంటి మధ్యవర్తుల అవసరం లేకుండా నేరుగా తమ ధాన్యాన్ని నమోదు చేసి విక్రయించే అవకాశం పొందుతున్నారన్నారు. ఇప్పటికే 40 వేల మందికి పైగా రైతులు ఈ విధానాన్ని వినియోగించుకుని సుమారు 3.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని నేరుగా సివిల్ సప్లైస్ కార్పొరేషన్‌కు విక్రయించినట్లు ఆయన తెలిపారు. ఈ సంస్కరణ ద్వారా మధ్యవర్తుల జోక్యం గణనీయంగా తగ్గడమే కాకుండా, రైతులకు పారదర్శక వ్యవస్థలో నేరుగా లాభం చేకూరిందని ఆయన పేర్కొన్నారు.

**వర్షాలు - తుఫానుల సమయంలో రైతులకు రక్షణ:**



వర్షాకాలంలో ధాన్యం తడవకుండా కాపాడేందుకు దేశంలోనే తొలిసారిగా చిన్న, సన్నకారు రైతులకు రూ.50 కోట్లు విలువైన టార్పాలిన్లు ఉచిత పంపిణీ చేసినట్లు మంత్రి తెలిపారు. తుఫానులకు గురయ్యే ప్రాంతాలను ముందుగానే గుర్తించి రైతు సహాయక కేంద్రాల ద్వారా ఈ సేవలు అందించామని పేర్కొన్నారు.

**"దీపం-2" పథకం - కోట్లాది కుటుంబాలకు ఉచిత గ్యాస్ సిలిండర్ల లబ్ధి:**

"దీపం-2" పథకం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం రాజకీయాలకు అతీతంగా అర్హులైన కుటుంబాలకు సంవత్సరానికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందిస్తూ ప్రజలకు ఇచ్చిన హామీని సమర్థవంతంగా అమలు చేస్తోందన్నారు. రాష్ట్రంలోని 1.08 కోట్ల గ్యాస్ కనెక్షన్లను లక్ష్యంగా తీసుకుని అమలు చేస్తున్న ఈ కార్యక్రమం ద్వారా కుటుంబాలపై గ్యాస్ వ్యయభారం తగ్గించి, సాధారణ ప్రజలకు ఆర్థిక ఊరటనందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ పథకం కింద ఇప్పటివరకు పలు విడతల్లో భారీ స్థాయిలో సబ్సిడీని నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేసినట్లు వెల్లడించారు. మొదటి విడతలో 97.36 లక్షల సిలిండర్లకు రూ.764 కోట్ల సబ్సిడీ, రెండో విడతలో 93.83 లక్షల సిలిండర్లకు రూ.777 కోట్లు, మూడో విడతలో 94.81 లక్షల సిలిండర్లకు రూ.791 కోట్లు, నాలుగో విడతలో 92.28 లక్షల సిలిండర్లకు రూ.760 కోట్ల రాయితీ నేరుగా ఖాతాల్లో జమ చేసినట్లు తెలిపారు. ఐదో విడత అమలుకు ఇప్పటికే ఆయిల్ మార్కెటింగ్ సంస్థలకు రూ.300 కోట్లు అడ్వాన్సుగా విడుదల చేసినట్లు ఆయన తెలిపారు. దేశంలోనే అత్యంత విస్తృత స్థాయిలో అమలవుతున్న సంక్షేమ పథకాలలో "దీపం-2" ఒకటిగా నిలిచి, కోట్లాది కుటుంబాలకు ప్రత్యక్ష ఆర్థిక లబ్ధి చేకూరుస్తోందని మంత్రి తెలిపారు.

**స్మార్ట్ రేషన్ కార్డులు - వినూత్న డిజిటల్ సంస్కరణ:**

ప్రజలకు మరింత పారదర్శకమైన, సులభమైన మరియు సాంకేతిక ఆధారిత సేవలు అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం వినూత్న డిజిటల్ సంస్కరణగా క్యూఆర్ కోడ్ ఆధారిత స్మార్ట్ రేషన్ కార్డులను ప్రవేశపెట్టిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 1.49 కోట్ల కుటుంబాలకు ఈ స్మార్ట్ కార్డులు అందజేసినట్లు తెలిపారు. One Nation - One Ration Card విధానంలో భాగంగా రాష్ట్రంలోని ఏ రేషన్ దుకాణంలోనైనా లబ్ధిదారులు తమకు కేటాయించిన సరుకులను పొందే విధంగా ఈ వ్యవస్థను రూపొందించినట్లు పేర్కొన్నారు. కుటుంబ సభ్యుల వివరాలను డిజిటల్ రూపంలో సమగ్రంగా పొందుపరిచిన ఈ కార్డులు ఏటీఎం కార్డు తరహాలో సులభ వినియోగానికి అనుకూలంగా ఉండటంతో పాటు, రేషన్ పంపిణీలో పారదర్శకతను మరింత పెంచాయని తెలిపారు. సాంకేతికతను ప్రజా సంక్షేమంతో అనుసంధానిస్తూ, దళారుల జోక్యానికి అవకాశం లేకుండా, నిజమైన లబ్ధిదారులకు సేవలు చేరే విధంగా అమలు చేస్తున్న ఈ స్మార్ట్ రేషన్ కార్డులు దేశంలోనే ఒక ఆదర్శవంతమైన సంస్కరణగా నిలిచిందని ఆయన తెలిపారు.

**వృద్ధులు - దివ్యాంగులకు ఇంటి వద్దకే రేషన్ సేవ:**

సామాజిక భద్రతకు అత్యున్నత ప్రాధాన్యత ఇస్తూ, దేశంలోనే తొలిసారిగా వృద్ధులు మరియు దివ్యాంగులకు ఇంటి వద్దకే రేషన్ సరఫరా చేసే వినూత్న కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 16.88 లక్షల మంది వృద్ధులు, దివ్యాంగులకు ఈ సేవలను అందిస్తున్నట్లు తెలిపారు. లబ్ధిదారులు రేషన్ దుకాణాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా, రేషన్ డీలర్లు E-POS పరికరాలతో నేరుగా వారి ఇళ్ల వద్దకు వెళ్లి బయోమెట్రిక్ ధృవీకరణ అనంతరం సరుకులు అందిస్తున్నారని పేర్కొన్నారు. ఈ విధానం ద్వారా వృద్ధులు, దివ్యాంగులు ఎదుర్కొనే ఇబ్బందులు గణనీయంగా తగ్గడమే కాకుండా, సంక్షేమ సేవలను మరింత గౌరవప్రదంగా, సులభంగా అందించే దిశగా ప్రభుత్వం ముందడుగు వేసిందని తెలిపారు. సాంకేతికతను మానవీయ దృక్పథంతో అనుసంధానిస్తూ అమలు చేస్తున్న ఈ కార్యక్రమం దేశవ్యాప్తంగా ఆదర్శంగా నిలిచిందని తెలిపారు.

**సూపర్ ఫైన్ రైస్ - విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం:**

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మరింత నాణ్యమైన ఆహారం అందించాలనే లక్ష్యంతో డొక్కా సీతమ్మ పేరుతో సూపర్ ఫైన్ రైస్‌తో మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోందని మంత్రి తెలిపారు. ఈ వినూత్న నిర్ణయం ద్వారా ప్రభుత్వ పాఠశాలలు మరియు సంక్షేమ వసతి గృహాల్లో చదువుతున్న లక్షలాది విద్యార్థులకు మెరుగైన నాణ్యత గల బియ్యం అందుతున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోని రైతుల వద్ద నుంచి సుమారు 2.25 లక్షల క్వింటాళ్ల సూపర్ ఫైన్ రైస్ సేకరించి, 25 కిలోల ప్యాకెట్ల రూపంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 41 వేల ప్రభుత్వ పాఠశాలలు మరియు 4 వేల సంక్షేమ హాస్టళ్లకు సరఫరా చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ బియ్యం సంచులపై రైతుల వివరాలను ముద్రించడం ద్వారా రైతుకు గౌరవం కల్పించడంతో పాటు, వ్యవసాయం మరియు విద్యా సంక్షేమాన్ని అనుసంధానించే ప్రత్యేక కార్యక్రమంగా దీన్ని రూపొందించినట్లు పేర్కొన్నారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారం, రైతులకు మెరుగైన మద్దతు అనే ద్వంద లక్ష్యాలతో అమలు చేస్తున్న ఈ కార్యక్రమం దేశంలోనే ఒక వినూత్న సంస్కరణగా నిలిచిందని ఆయన స్పష్టం చేశారు.

**పారదర్శకతలో ఆంధ్రప్రదేశ్‌కు జాతీయ గుర్తింపు :**

రేషన్ పంపిణీ వ్యవస్థలో పూర్తి పారదర్శకత, నిజమైన లబ్ధిదారుల గుర్తింపు మరియు సాంకేతిక ఆధారిత పరిపాలన లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈకేవైసీ ప్రక్రియలో ఆంధ్రప్రదేశ్ దేశవ్యాప్తంగా అగ్రస్థానంలో నిలిచిందని తెలిపారు. రాష్ట్రంలోని రేషన్ కార్డులలో 99.06 శాతం EKYC విజయవంతంగా పూర్తి చేసి, దేశంలోనే అత్యుత్తమ పనితీరు కనబరిచిన రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ గుర్తింపు పొందినట్లు వెల్లడించారు. ఈ ప్రక్రియ ద్వారా అర్హులైన లబ్ధిదారులకు మాత్రమే సంక్షేమ పథకాల ప్రయోజనాలు చేరేలా చేయడమే కాకుండా, పారదర్శకత, బాధ్యతాయుత పరిపాలన మరియు డిజిటల్ సంస్కరణల అమలులో రాష్ట్ర ప్రభుత్వం మరో మైలురాయిని సాధించిందని పేర్కొన్నారు.

**అక్రమాలపై ఉక్కుపాదం - పారదర్శక పంపిణీ వ్యవస్థకు కట్టుదిట్టమైన చర్యలు:**

ప్రజలకు అందాల్సిన సంక్షేమ సరుకులు దారి మళ్లకుండా, పంపిణీ వ్యవస్థ పూర్తిగా పారదర్శకంగా కొనసాగేందుకు ప్రభుత్వం కఠిన చర్యలు చేపడుతోందని తెలిపారు. అక్రమ రవాణా, నిల్వలు మరియు దుర్వినియోగంపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి రాష్ట్రవ్యాప్తంగా విస్తృత స్థాయిలో తనిఖీలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ చర్యల్లో భాగంగా ఇప్పటివరకు 5,354 కేసులు నమోదు చేయగా, 7,32,675 క్వింటాళ్ల బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. ప్రజా ధనం దుర్వినియోగం కాకుండా, ప్రభుత్వం ఖర్చు చేస్తున్న ప్రతి రూపాయి నిజమైన లబ్ధిదారులకే చేరేలా నిరంతర పర్యవేక్షణ కొనసాగుతోందని స్పష్టం చేశారు. పారదర్శకత, బాధ్యతాయుత పరిపాలన మరియు అవినీతి రహిత పంపిణీ వ్యవస్థ లక్ష్యంగా ప్రభుత్వం రాజీ లేకుండా చర్యలు కొనసాగిస్తోందని మంత్రి స్పష్టం చేశారు.

**గత ప్రభుత్వ బకాయిల చెల్లింపు - రైతులకు ఆర్థిక ఊరటనిచ్చిన ప్రభుత్వం:**

గత ప్రభుత్వ కాలంలో రైతులకు చెల్లించాల్సి ఉండి పెండింగ్‌లో ఉన్న వేల కోట్ల రూపాయల బకాయిలను ప్రస్తుత ప్రభుత్వం ప్రాధాన్యతగా తీసుకుని విడుదల చేసినట్లు తెలిపారు. రైతులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోకుండా, వారికి రావాల్సిన నిధులు సకాలంలో అందేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందన్నారు. ఈ క్రమంలో ఒక విడతలో రూ.1000 కోట్లు, మరో విడతలో రూ.674 కోట్లు రైతుల ఖాతాల్లో నేరుగా జమ చేసినట్లు వెల్లడించారు. రైతుల పట్ల ప్రభుత్వ నిబద్ధతను చాటుతూ, పెండింగ్ బకాయిల సమస్యను పరిష్కరించడం ద్వారా రైతాంగానికి ఆర్థిక భరోసా కల్పించామని పేర్కొన్నారు.

**భవిష్యత్ లక్ష్యాలు - పోషకాహారం, సాంకేతిక సేవలకు మరింత ప్రాధాన్యత:**

ప్రజలకు మరింత నాణ్యమైన, పోషక విలువలతో కూడిన సరుకులు అందించడంతో పాటు సాంకేతిక ఆధారిత సేవలను విస్తరించే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. భవిష్యత్తులో ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా మిల్లెట్స్ పంపిణీ చేపట్టడంతో పాటు, పామ్ ఆయిల్ మరియు సన్‌ఫ్లవర్ ఆయిల్‌ను అందుబాటులోకి తీసుకు రావడానికి చర్యలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. అదేవిధంగా వినియోగదారులకు మరింత సులభమైన, పారదర్శకమైన మరియు సాంకేతికత ఆధారిత సేవలు అందించేందుకు కొత్త సంస్కరణలను అమలు చేయనున్నట్లు వెల్లడించారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని సంక్షేమం, పోషకాహారం మరియు డిజిటల్ సేవల సమన్వయంతో ప్రజా పంపిణీ వ్యవస్థను మరింత బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.

**సిబ్బందికి ప్రత్యేక అభినందనలు:**

రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ కార్యక్రమాలు, ధాన్యం కొనుగోళ్లు, పారదర్శక పంపిణీ వ్యవస్థ మరియు సాంకేతిక సంస్కరణల విజయవంతమైన అమలుకు కృషి చేసిన జిల్లా యంత్రాంగం, సివిల్ సప్లైస్ అధికారులు, రైతు సహాయక కేంద్రాల సిబ్బంది, రేషన్ డీలర్లు మరియు సాంకేతిక బృందాలకు మంత్రి ప్రత్యేక అభినందనలు తెలిపారు. క్షేత్ర స్థాయిలో అంకితభావంతో పనిచేస్తూ రైతులు, వినియోగదారులకు సమర్థవంతమైన సేవలు అందిస్తున్న ప్రతి ఉద్యోగి ప్రభుత్వ విజయాల్లో భాగస్వామి అని పేర్కొన్నారు. రైతు సంక్షేమం, వినియోగదారుల రక్షణ మరియు పారదర్శక పరిపాలన అనే మూడు ప్రధాన లక్ష్యాలతో రాష్ట్ర ప్రభుత్వం మరింత సమర్థవంతంగా ముందుకు సాగుతుందని మంత్రి స్పష్టం చేశారు. రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కమిషనర్ కె.కన్నబాబు, సివిల్ సప్లైస్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ డిల్లీ రావు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# గుంటూరు పి.జి.ఆర్.ఎస్‌లో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి







**గుంటూరు, (రాజధాని వార్తలు):** గుంటూరు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్) లో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి. సాయి ప్రసాద్ హాజరయ్యారు. ముఖ్యంగా పిజిఆర్ఎస్‌లో ప్రజా సమస్యలు ఎక్కువ భాగం రెవిన్యూ విభాగానికి సంబంధించినవే ఉంటున్నందున ప్రత్యేక రెవిన్యూ క్లినిక్‌లను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఎస్.ఆర్. శంకరన్ సమావేశ మందిరంలో నిర్వహిస్తున్న పి.జి.ఆర్.ఎస్‌కు చేరుకున్న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నేరుగా రెవెన్యూ క్లినిక్‌లో ప్రవేశించారు. దాదాపు మూడు గంటలు రెవెన్యూ క్లినిక్‌లో కూర్చుని వివిధ కౌంటర్‌లలో వస్తున్న ఆర్జీలను పరిశీలించారు. ఆర్జీలను అధికారులు స్వీకరిస్తున్న తీరు, ప్రజలతో వ్యవహరిస్తున్న విధానం, స్పందిస్తున్న పరిస్థితిని గమనించారు. నేరుగా అర్జీదారులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. తరచుగా వచ్చే రెవిన్యూ సమస్యలను కులంకషంగా చర్చించారు. అర్జీదారుల నుండి వారి సమస్యలను సావధానంగా తెలుసుకున్నారు. అధికారులు, సిబ్బంది మధ్య సాధారణ అధికారిలా కూర్చుని ప్రజలకు వివరిస్తున్న తీరు, అందులో ఎదుర్కొంటున్న సమస్యలను గమనించారు. జిల్లా కలెక్టర్ సి.యం.సాయి కాంత్ వర్మ, జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ కూడా ప్రధాన కార్యదర్శితో పాటు పాల్గొని అర్జీలు స్వీకరించారు.

**దివ్యాంగులు ఎక్కడ ఉంటే అక్కడకే**

ప్రజా సమస్యల పరిష్కార వేదికలో తమ సమస్యలు విన్నవించుటకు కొంత మంది దివ్యాంగులు వచ్చారు. వీల్ చైర్‌లలో కొంతమంది రాగా, కొంత మంది ఆటోలో వచ్చారు. వీరి పరిస్థితిని గమనించిన జిల్లా కలెక్టర్ సి.యం.సాయి కాంత్ వర్మ "మీరు ఎక్కడ ఉంటే... మేము అక్కడకే వస్తాం" అంటూ వారి వద్దకు వెళ్ళి అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సి యం. సాయికాంత్ వర్మ, జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, డి ఆర్ ఓ షేక్ ఖాజావలి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# నకిలీ ఓట్లకు చెక్ పెట్టి అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు

## - ఎస్.ఐ.ఆర్ సమావేశంలో ఎమ్మెల్యే ఆనందరావు





**అల్లవరం, (రాజధాని వార్తలు):** అక్రమ ఓట్లను అడ్డుకుని అర్హులైన ఏ ఒక్క ఓటరు నష్టపో కుండా ముసాయిదా ఓటరు జాబితాను పకడ్బందీగా సిద్ధం చేయడమే 'స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్' (ఎస్.ఐ.ఆర్) ముఖ్య ఉద్దేశమని అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు అన్నారు. తెలుగుదేశం పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు మండల స్థాయి ఎస్.ఐ.ఆర్ శిక్షణా కార్యక్రమం మండల టీడీపీ అధ్యక్షుడు దెందుకూరి సత్తిబాబు రాజు ఆధ్వర్యంలో అల్లవరం బసవ మంగాయమ్మ కళ్యాణ మండపంలో శనివారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యే అయితా బత్తుల ఆనందరావు, ప్రత్యేకత నియోజకవర్గ పరిశీలకురాలు వనమాడి సుశ్మిత హాజరై మాట్లాడారు. బూత్ లెవెల్ ఏజెంట్లు, గ్రామ పార్టీ అధ్యక్షులు, క్లస్టర్, కో-క్లస్టర్ యూనిట్ ఇన్చార్జులు, మండల పార్టీ ప్రెసిడెంట్లు, పార్టీ సీనియర్, ముఖ్య నాయకులకు ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై ప్రత్యేక శిక్షణ ఇచ్చి దిశానిర్దేశం చేశారు. కూటమి ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా ఎన్నికల సంఘం మార్గదర్శకాలను ప్రతి ఒక్కరూ క్షుణ్ణంగా అధ్యయనం చేయాలని గతంలో జరిగిన ఓట్ల అక్రమాలు, దొంగ ఓట్లు, అన్యాయంగా ఓటర్ల తొలగింపు వంటి అంశాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని ఎమ్మెల్యే ఆనందరావు పార్టీ కేడర్‌కు సూచించారు. ఇందులో భాగంగా పాత ఓటర్ల జాబితాను తాజా జాబితాతో పోల్చి చూస్తూ, తప్పులను, తప్పిపోయిన పేర్లను తక్షణమే గుర్తించాలని స్పష్టం చేశారు. బీఎల్ఏలు, క్లస్టర్ ఇన్చార్జులు స్థానిక బీఎల్‌వోలతో సమన్వయం చేసుకుంటూ నియోజకవర్గంలోని ప్రతి ఇంటినీ కనీసం రెండుసార్లు సందర్శించి 100% ఓటర్ల ధృవీకరణ ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. కొత్త ఓటర్ల నమోదు కోసం ఫారం-6, మరణించిన లేదా వేరే ప్రాంతాలకు మారిన వారి తొలగింపుకు ఫారం-7, మరియు వివరాల మార్పుల కోసం ఫారం-8 లను సకాలంలో సేక రించి దాఖలు చేయాలని, ప్రతి బూత్‌లో రోజుకు కనీసం 50 ఫారమ్‌లు సేకరించే లక్ష్యంతో పని చేయాలని సూచించారు భారత ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ప్రతి బూత్‌లో గరిష్టంగా 1,200 మంది ఓటర్లు మాత్రమే ఉండేలా చూసుకోవాలని ఒకవేళ అంతకంటే ఎక్కువ ఉంటే వెంటనే ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో సేకరించిన రోజువారీ పురోగతి వివరాలను ఎప్పటికప్పుడు మై టీడీపీ యాప్‌లో నమోదు చేయాలని కేడర్‌ను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో పనిచేసే సమయంలో సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు లేదా వేధింపులు ఎదురైనా నియోజకవర్గ స్థాయి న్యాయ బృందాల సహాయంతో ఎఫ్ఐఆర్ నమోదు చేయిస్తామని అధికారులు అక్ర మాలకు పాల్పడితే ఈఆర్వో, ఏఈఆర్వో, డీఈఓల దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరిస్తామన్నారు. నియోజకవర్గంలో 100% పారదర్శకమైన ఓటర్ల జాబితా రూపొందేలా శ్రమించాలని ఎమ్మెల్యే ఆనందరావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జిలు కడలి వెంకటేశ్వరరావు, వేగిరాజు వెంకటరాజు, బండిగుప్తాపు సత్తిబాబు, దాట్ల గోపీరాజు తదితరులు పాల్గొన్నారు.

# RAJADHANI CLASSIFIEDS Ad. Call
## 9440662699, rajadhanivartalu.com

### EDUCATIONAL

- కల్లం ఇంజనీరింగ్ కాలేజీ, గుంటూరు, 0863-2119726
- యస్ ఆర్ ఐ అకాడమీ ఆఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్, మంగళగిరి 08645-230101
- ఎయిమ్స్ హాస్పిటల్, మంగళగిరి 9493065718
- యస్ ఆర్ యమ్ యూనివర్సిటీ, ఏపీ నీరుకొండ, 0863-2429299
- విట్ యూనివర్సిటీ, ఏపీ, ఐనవోలు, 0863-2370444
- IVY Overseas, Vijayawada 73375 55680
- VIVA School, Nambur 0866 668 8999
- అరవింద స్కూల్ వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్, మంగళగిరి 08645-246878
- Eurekha Child, An AID India Initiative, Chennai 89398 20480
- Adarsha Educational Society Visakhapatnam, 0891-287 4605
- SPRITS Colleges, Kadapa, 9848664650
- Centuriaon University Rollavaka, AP 9840015963

### HOSPITALS

- అష్రఫ్ మెటర్నిటీఇ అండ్ టి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్, విజయవాడ డా.యంఎ. రెహమాన్, 0866-2475087
- చింతలూరు ఆయుర్వేదం డాక్టర్ డి.విశ్వనాథ్, 9032990138
- హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ మందడం, డా. రహీమ్ బాషా 87902 27564
- శాస్త్రి బామ్ ఆయుర్, మంగళగిరి, 7999959999
- Manipal Hospitals, Vijayawada, 0866-2469700
- Sri Sivanath Ayurvedic Clinic Vijayawada, 09440 162256
- Rushad Opticals,Mangalagiri 99667 87654

### MATRIMONIAL

- కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్: 1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోడు,సంబధాలు, డైవోర్సీస్, విడోస్, డోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికీ పోస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్) ఫోన్: 9100669324
- జానీ మ్యారేజ్ లింక్స్, విజయవాడ 985394613
- Post your Alliances ad on Rajadhani Vartalu NewsPaper
- Post your Alliances ad on rajadhanivartalu.com

### REAL ESTATE

- New Sneha Builders & Developers, Kurnool, AP 9440662699
- గాలిసా రియల్ ఎస్టేట్, అమరావతి 9440662699
- Apartments for Sale, Attractive Price,Crystal Constructions, Gated Community, NRI Hospital Road, Srinivasam Apartments, Mangalagiri, 9440662699
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘం, 0866-2452129
- ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్ మంగళగిరి, 994860855

### NGO's

- శ్రీ శారదా పీఠం, విశాఖపట్నం 0891-2763332
- జ్ఞానానందం, ఐనవోలు చర్చ్ 8790878542
- ఇమ్మానుయేల్ చర్చ్, ఐనవోలు 9866777439
- Christian Rights Protection Service of India, Vijayawada 79897 88645
- రామయ్య చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ చి.రమేష్, మంగళగిరి 0863-999999

### RESTAURENTS

- New Continental Park Hotel Vijayawada, 0866-6679999
- అయ్యూబ్ బిర్యానీ హౌస్, ఇబ్రహీంపట్నం 9502727306
- Hotel Ilapuram, Vijayawada 0866-2575251
- Lemontree Premier, Vijayawada, 0866-6919999
- Bismilla Biryani Point Tadepalli, 6300096288
- Khaleel Bhai Family, Restaurent, Guntur 855087555
- Novotel,Vijayawada 0866-6688999
- నాని స్వీట్స్, మంగళగిరి 8374220220, 9989229799
- Lakshmi Mourya Malkapuram, 9052631122
- Seweet Magic, Mangalagiri 9059323334
- Hello Idly, Mangalagiri 95424 93333
- Chill Out Restaurent Undavalli, 8179549922
- Hotel Park Residency Vijayawada-81216 69996

### COMPANIES

- ఈ-కామర్స్ కన్సల్టింగ్ నవీన్, 9008640610
- Insurence needs for NRI's Call 6305479394
- Hareesh Video Shooting 9666643567
- S RICE Traders Vijayawada 9849741984
- రవికాంత్, ఐటీ కన్సల్టింగ్ 9908188454
- ఎక్సానిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్, మంగళగిరి 0866-2466675
- ఐవిస్ ఇ-సర్వీలియన్స్ కంపెనీ మంగళగిరి, 040-40038590
- నవీన్ ఈకామర్స్ కన్సల్టింగ్ 9008640610
- యూ యస్ ఎ స్మార్ట్ డీల్స్ గ్లోవ్స్ మాస్క్స్ 001-2489965595
- సిహెచ్.చంద్రశేఖర రెడ్డి, ది నూతక్కి ప్రాథమికవ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్, 08645-275239
- ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు మంగళగిరి, 789998999
- Visakha Healthcare 92466 46561
- Vivanta, Vijayawada 0866 664 4444
- Minerva Grand 0866 667 8888
- Rain Tree Park, Nambur, ijmprop.com
- Echo Friendly Bags, Hyderabad-92461 69069
- ఏపీ యస్ యస్ డి సి హెల్ప్ లైన్ తాడేపల్లి, 8004252422
- Sri Venkateswara panbrokers, Guntur 0863-2228628
- మధు గ్రాఫిక్స్ డిజైనర్, హైదరాబాద్ 6303728907
- AICA Events, 9133133688
- శ్రీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్ మంగళగిరి, 9959308664
- Madeena Trading Company Vijayawada, 9000628426
- పొట్లాబత్తుని శ్రీకాంత్ లక్ష్మి సారీస్, మంగళగిరి 08645-234002
- డిజిటల్ ఎక్సపోనెంట్స్, కిషోర్ digitalexponents.in 7793903754
- చైతన్య జి.జి బ్యాంక్, రాయపూడి గుంటూరు జిల్లా, 08645-244266
- ఏపీ యస్ ఆర్ టి హెల్ప్ లైన్ తాడేపల్లి, 0863-2340678
- జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్ అసోసియేషన్ 9394139239, 8143444459
- Capital Way Residency, Tadepalli, 9493523232
- Lemon Tree Hotel, Vijayawada, 866 691 9999
- For Classifieds ad, Call 9440662699
- Rajadhani Real Estate Plots,Amaravati, AP Buy / Sell 9440662699

RAJADHANIVARTALU.COM
9440662699


# అనారోగ్యంతో బాధ పడుతున్న మాజీ వాలంటీర్‌ను పరామర్శించిన కన్నబాబు



**కరప, (రాజధాని వార్తలు):** కరప గ్రామానికి చెందిన మాజీ గ్రామ వలంటీర్ నున్న సతీష్ అనారోగ్యంతో బాధ పడుతున్న విషయం తెలుసుకున్న వైఎస్సార్సీపీ కాకినాడ రూరల్ నియోజకవర్గ కోఆర్డినేటర్, మాజీ మంత్రి కురసాల కన్నబాబు శుక్రవారం ఆయనను పరామర్శించారు. "చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు" కార్యక్రమం నిమిత్తం కరపకు వచ్చిన కన్నబాబుకు పార్టీ నాయకులు సతీష్ ఆరోగ్య పరిస్థితిని వివరించారు. దీంతో ఆయన పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి సతీష్ నివాసానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని ధైర్యం చెప్పారు. అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు యాళ్ల సుబ్బారావు, మండల వైఎస్సార్సీపీ అధ్యక్షుడు చింతా ఈశ్వరరావు, నక్కా సత్తిబాబు, మేడిశెట్టి సత్తిబాబు తదితర పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# అర్ధరాత్రి అగ్ని ప్రమాదం... భయాందోళనలకు గురైన ప్రజలు



**సామర్లకోట, (రాజధాని వార్తలు):** సామర్లకోట పట్టణ పరిధిలోని సీతారామ కాలనీ సమీపాన జూనియర్ కళాశాల వెనుక గురువారం అర్ధరాత్రి సమయంలో అగ్ని ప్రమాదం సంభవిం చింది. గుర్తు తెలియని వ్యక్తులు చెత్తను నిప్పు పెట్టడం వలన అగ్ని ప్రమాదం చోటు చేసుకున్నట్లు సమాచారం. అయితే మంటలను అదుపు చేసేందుకు స్థానికులు ప్రయత్నించినా మంటలు పెద్ద ఎత్తున ఎగసి పడడంతో వారు భయభ్రాంతులకు లోనయ్యారు. రాత్రి సమయంలో అగ్నిప్రమాదం సంభవించడంతో చెలరేగిన అగ్నికీలల వలన ఎలాంటి ప్రమాదం సంభవిస్తుందోనని స్థానిక ప్రజలు ఆందోళన చెందారు. అయితే రెండవ వార్డ్ కౌన్సిలర్ బాలిక కుసుమ పెద్దాపురం అగ్నిమాపక అధికారులకు ప్రమాదంపై సమాచారం అందించారు. దానితో అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన తరలి వచ్చి ఆర్పడంలో సహకరించారు.

# కన్న తల్లి, సొంత చెల్లి నుంచే జగన్ వెన్నుపోటు మొదలు: వాసంశెట్టి సుభాశ్

**అమరావతి, (రాజధాని వార్తలు):** మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై మంత్రి వాసంశెట్టి సుభాశ్ తీవ్ర స్థాయిలో విరుచుకు పడ్డారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. సొంత ఇంటి నుంచే వెన్నుపోటును ప్రారంభించిన జగన్.. వెన్నుపోటు దినానికి కేరాఫ్ అడ్రస్‌గా మారారంటూ వ్యాఖ్యానించారు. కన్న తల్లి, సొంత చెల్లి నుంచే జగన్ వెన్నుపోటు మొదలైందని అన్నారు. బాబాయ్‌కి వెన్నుపోటుతో పాటు గొడ్డలి పోటు వేయించి గంద్ర గొడ్డలి పార్టీగా పేరు తెచ్చారంటూ విమర్శించారు. పేర్ని నాని, కొడాలి నానిల పిచ్చి పిచ్చి ప్రెస్‌మీట్‌లు..మరో పిచ్చోడైన జగన్‌కు మాత్రమే నచ్చుతాయన్నారు. జగన్ మానసిక స్థితికి మందుల డోస్ పెంచితే ఏం ప్రమాదం ఉంటుందో అనే భయం వైద్యుల్లో ఉందని మంత్రి వ్యాఖ్యానించారు. జగన్‌కు అప్పుడప్పుడు కరెంట్ షాక్‌లాంటి చికిత్స అవసరమన్నారు. జగన్ ప్రెస్‌మీట్ అంటే కాసేపు నవ్వుకోవడానికి స్ట్రెస్ రిలీఫ్‌గా ఫీలవుతున్నామని అన్నారు. పేకాట క్లబ్‌లు, క్యాసినోలు ఆడించే బ్యాచ్‌కు బ్రిడ్జ్ కోర్సు గురించి ఎలా తెలుస్తుందన్నారు. అపహాస్యం పాలయ్యే



వింత కార్యక్రమాలు వైసీపీ చేపడుతోందని దుయ్యబట్టారు. కోటి సంతకాలు అన్న వాళ్లకి ప్రజా మద్దతు లేకపోవటంతో పెట్టిన సంతకాలే మళ్లీ మళ్లీ పెట్టేందుకు వైసీపీ నేతలు ఇబ్బంది పడ్డారంటూ మంత్రి వాసంశెట్టి సుభాశ్ పేర్కొన్నారు.

# రైల్వే స్టేషన్లో ఘనంగా పర్యావరణ దినోత్సవం

**సామర్లకోట, (రాజధాని వార్తలు):** ప్రపంచ పర్యావరణ దినోత్సవం సామర్లకోట రైల్వే స్టేషన్లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్టేషన్ మేనేజర్ ఎం రమేష్ మాట్లాడుతూ మే 17వ తేదీ నుండి జూన్ 5 వరకు 20 రోజులు పాటు వివిధ రకాల కార్యక్రమాలు చేపట్టామన్నారు. ముఖ్యంగా సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని, క్లాత్ బ్యాగ్స్, స్టీల్ బాటిల్ వాడాలని ప్రయాణికులకు అవగాహన కల్పించామన్నారు. అలాగే పరిసరాల పరిశుభ్రత పైనా పలు కార్యక్రమాలు చేపట్టామన్నారు. పర్యావరణ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా ఈరోజు మొక్కలు నాటడం, సిబ్బందికి బహుమతులు అందించడం చేపట్టినట్టు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ సీనియర్ డివిజనల్ మెడికల్ ఆఫీసర్ డా.వెంకుమాంబ, హెల్త్ ఇన్స్పెక్టర్ కళ్యాణి, ట్రాఫిక్




ఇన్స్పెక్టర్ గిరి, ఐఓడబల్యూ రత్నచందు, ఎస్సైఐ మధు, ఆర్పీఎఫ్ ఎ ఎస్ఐ, టీటీఐ రమణ, రైల్వే సిబ్బంది, కాంట్రాక్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

# పంచారామంలో పాట్న హైకోర్ట్ ప్రధాన న్యాయమూర్తి పూజలు

**సామర్లకోట, (రాజధాని వార్తలు):** పంచారామ క్షేత్రం అయిన సామర్లకోట శ్రీ కుమార రామ భీమేశ్వరాలయంలో పాట్న రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఏ అభిషేక్ రెడ్డి కుటుంబం ప్రత్యేక పూజలు చేపట్టారు. ఆలయానికి విచ్చేసిన ప్రధాన న్యాయమూర్తి కుటుంబం భీమేశ్వర స్వామిని, బాలా త్రిపుర సుందరి అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ నంది మండపంలో ఆలయ అర్చకులు, వేద పండితులు వారికి వేద ఆశీర్వచనం అందజేసారు. అనంతరం ఆలయ అధికారి నీలకంఠం వారికి స్వామి వారి ప్రసాదములు, స్వామి వారి చిత్రపటం అందజేసారు. ఈ పూజల్లో కాకినాడ కోర్ట్ సిబ్బంది, సామర్లకోట రెవెన్యూ, పోలీసు సిబ్బంది, దేవస్థానం అర్చకులు, వేదపండితులు, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/S Vastitude Media Pvt.Ltd; Printed at Jagathi Publications Ltd., Sakshi Press, Survey No. 766/2 Ankireddy Palem Village, Guntur Rural, Dist. Guntur-522005, AP; Published at 6-45/1, Thullur Mandal, Guntur Dt,AP-522237; RNI No: APTEL/2015/66622, Whatsapp: 9440662699,Email: rajadhanivartalu@gmail.com | Web: rajadhanivartalu.com | Founding Editor: Pattan Hussain Khan